జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి ఆదివారం 16 ఫిబ్రవరి 2025 సంపుటి : 17 సంచిక : 289 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# పులివెందులలో పాగా సాధ్యమేనా

- జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మీదే ఫోకస్ పెట్టిందట టీడీపీ.
- గతేదాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమలో యాక్టివిటీ బాగా పెంచింది సైకిల్ పార్టీ
- ఓవైపు టీడీపీ, మరోవైపు జనసేన..జగన్ కంచుకోటను బద్దలు కొట్టాలని ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది.
- రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు జగన్ సొంత ఇలాఖగా చెప్పుకునే పులివెందులలో టీడీపీ ఆపరేషన్ ఊపందుకుంది
- రాయలసీమ నాలుగు జిల్లాల పరిస్థితి ఎలా ఉన్నా..పులివెందుల రాజకీయం మాత్రం నెక్స్ట్ లెవల్లో ఉంటుంది

**కడప**

కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలన్నట్లుగా.. జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మీదే ఫోకస్ పెట్టిందట టీడీపీ. గతేదాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమలో యాక్టివిటీ బాగా పెంచింది సైకిల్ పార్టీ. ఓవైపు టీడీపీ, మరోవైపు జనసేన..జగన్ కంచుకోటను బద్దలు కొట్టాలని ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు జగన్ సొంత ఇలాఖగా చెప్పుకునే పులివెందులలో టీడీపీ ఆపరేషన్ ఊపందుకుంది రాయలసీమ నాలుగు జిల్లాల పరిస్థితి ఎలా ఉన్నా..పులివెందుల రాజకీయం మాత్రం నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. వార్ వన్ సైడే అన్నట్లుగా..పులివెందుల నియోజకవర్గంలో ఏ ఎన్నిక జరిగినా అప్పుడు కాంగ్రెస్కు..తర్వాత వైసీపీకి అనుకూలంగా ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటివరకు టీడీపీ ఏ ఎన్నికల్లో కూడా పులివెందులలో తమ ప్రభావం చూపలేకపోయింది. పులివెందుల మున్సిపాలిటీలో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేయడమే అతికష్టమంటే.. గెలుపు అనేది ఊహలకు కూడా అందకపోయేది. అలా జగన్ కుటుంబం పులివెందులలో ఆధిపత్యం చలాయిస్తూ వస్తోంది. - మిగతా3లో

## అధికారంలో ఉన్నప్పుడు రెచ్చిపోయారు



- వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై తొలిసారి స్పందించిన మంత్రి లోకేశ్..
- దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీని అరెస్ట్ చేశారు
- వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయి
- తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరు
- గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారు

**కృష్ణా జిల్లా:**

కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు రెచ్చిపోయారని లోకేశ్ మండిపడ్డారు. ఇష్టమ్నొచ్చినట్లు వ్యవహరించి ప్రజలు, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ధ్వజమెత్తారు. విశాఖ పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న లోకేశ్ మీడియాతో మాట్లాడారు. 2019 -2024 మధ్య ఆంధ్రప్రదేశ్లో ఎలాంటి పాలన జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని - మిగతా3లో



## ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదు
- వట్టి మాటలతో ప్రయోజనం ఉండదు
- "డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి
- బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి
- డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు
- బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ


## గిరిజన చట్టాలను కాపాడతాం

- గిరిజనులకు రాజకీయ అవకాశాలు ఇచ్చింది టీడీపీనే
- గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం



**అమరావతి**

సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీ సంత్ సేవాలాల్ - మిగతా3లో



## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా

- జైశంకర్ సమాధానం ఏమిటంటే
- భారత్లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది
- ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నాం
- గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్లో జరిగాయి
- "మేము చక్కటి జీవనం సాగిస్తున్నాం
- ఓటింగ్ చక్కగా జరుగుతోంది
- ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం

# పవన్ కళ్యాణ్ షష్ట షణ్ముఖ యాత్ర పూర్తి

- షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్
- దక్షిణ భారతదేశంలో పవన్ కల్యాణ్ ఆధ్యాత్మిక పర్యటన
- 6 సుప్రసిద్ధ ఆలయాల సందర్శన
- తిరుత్తణి ఆలయ సందర్శనతో పూర్తయిన పవన్ యాత్ర



**అమరావతి:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దక్షిణ భారతదేశ ఆధ్యాత్మిక పర్యటన ముగిసింది. తమిళనాడులోని తిరుత్తణి క్షేత్ర సందర్శనతో పవన్ కల్యాణ్ చేపట్టిన షష్ట షణ్ముఖ యాత్ర ముగిసింది. ఈ ఉదయం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దక్షిణ భారత ఆలయాల సందర్శనలో భాగంగా శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం పాలముదిరచోలైలోని సోలమలై మురుగన్ - మిగతా3లో

## ముగింపు దశకు మహా కుంభమేళా



- యోగి ఆదిత్యనాథ్కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన
- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తకోటి
- కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలన్న అఖిలేశ్ యాదవ్
- గతంలో మహా కుంభమేళా 75 రోజులు ఉండేదన్న మాజీ ముఖ్యమంత్రి

# రెండు రోజుల తర్వాత ఢిల్లీ సీఎం నిర్ణయం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత భారతీయ జనతా పార్టీ (బిజేపీ) అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో కమలం పార్టీ నాయకులు తొందరపాటు పనికి రాదని భావిస్తున్నారు. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలను వారు పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ కొన్ని సర్‌ప్రైజ్‌లను ప్రకటించనున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా లభించింది. 1993 సంవత్సరంలో ఢిల్లీలో తొలిసారి పూర్తి స్థాయి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే.. ఆ అయిదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, పరిస్థితులు, ప్రజల అసంతృప్తి కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రులు.. మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ లను మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత బీజేపీ అధికారం కోల్పోయి.. మళ్లీ ఇన్నేళ్లు ఎన్నికల్లో విజయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఇప్పుడు, సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.

సిఎం ఎంపిక విషయంలో బిజేపీ అధిష్ఠానం అనూహ్య నిర్ణయాలు ఇటీవల గెలిచిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను కూడా మించిపోయాయి. మధ్యప్రదేశ్‌కు మోహన్ యాదవ్, రాజస్థాన్‌కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్‌గఢ్‌కు విష్ణుదేవ్ సాయ్‌లను ఎంపిక చేయడం ఇందుకు నిదర్శనం. ఇందులో, రాజస్థాన్ విషయంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్‌కు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విషయంలో కూడా ఇలాంటి సర్‌ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ ముఖ్యమంత్రుల ఫార్ములాను బీజేపీ అనుసరిస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే, ఢిల్లీని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో సిక్కులు, పూర్వాంచలీ, పంజాబీలు, ఉత్తరాఖండీ, వైశ్యాస్, జాట్ వంటి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం



వహించారని పార్టీ నాయకులు భావిస్తున్నారు. కాబట్టి, డిప్యూటీ ముఖ్యమంత్రుల ఎంపికలో కూడా సామాజిక సమీకరణను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని బీజేపీ భావిస్తోంది.

**సిఎం రేసులో ఉన్నది వీరే..**

ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ఈ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయలతో పాటు సీనియర్ నేతలు పవన్ శర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, అశిష్ సూద్, మహిళా నేతలు శిఖా రాయ్, రేఖా గుప్తా పేర్లు కూడా ప్రస్తావనలో ఉన్నాయి. ఇక, కొత్తగా ఎమ్మెల్యేలుగా నెగ్గిన కర్నైల్ సింగ్, రాజ్‌కుమార్ భాటియా పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. అలాగే.. హ్యాట్రిక్ ఎంపీ మనోజ్ కుమార్ తివారీ (సింగర్), కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా పేర్లను కూడా బిజేపీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ బీజేపీ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. ముఖ్యమంత్రి రేసుతో పాటు కేబినెట్ కోసం పలువురి పేర్లతో కూడిన జాబితాను పరిశీలిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీది అవినీతి ప్రభుత్వంగా పేర్కొంటూ బీజేపీ ప్రచారం చేస్తూ కేజ్రీవాల్ బృందాన్ని గద్దె దించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికలో కుల సమీకరణతో పాటు 'క్లీన్ ఇమేజ్'ను కూడా పరిగణనలోకి తీసుకుంటోందని సమాచారం. బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన నుంచి రాగానే బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించనున్నారు. అలాగే సోమవారం లేదా మంగళవారం బీజేపీ సమావేశం జరగనుంది. ఆ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి ఎంపికపై స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నెల 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు సమాచారం.

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా




**మ్యూనిచ్:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని, ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నామని చెప్పారు. ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు వేసినట్టు తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్‌లో జరిగాయని చెప్పారు. జర్మనీలోని మ్యూనిచ్‌లో ఫిబ్రవరి 14 నుంచి 16వ తేదీ వరకూ కొనసాగనున్న 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో జైశంకర్ పాల్గొన్నారు. నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్, యూఎస్ సెనెటర్ ఎలిస్స స్లాట్కిన్, వార్సా మేయర్ రఫాల్ త్రాస్కోవ్స్కి సైతం ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొన్నారు. వెస్టన్ డెమోక్రసీపై జైశంకర్ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడింట రెండు వంతుల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 70 కోట్లకు పైగా ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఒకే రోజులో ఓట్లు లెక్కించామని వివరించారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవన్నారు. దశాబ్దం క్రితం కంటే 20 శాతం అధికంగా ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారని చెప్పారు. "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం. ఓటింగ్ చక్కగా జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం. మా వరకూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది" అని అన్నారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని యూఎస్ సెనెటర్ అభిప్రాన్ని జైశంకర్ తిప్పికొడుతూ, ప్రజాస్వామ్య భారత్‌లో 800 మిలియన్ల మందికి పోషకారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్ధవంతంగా పనిచేస్తుండగా, మరి కొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్న విషయాన్ని తాను అంగీకరిస్తానని అన్నారు. అన్ని ప్రాంతాలనూ ఒకే గాటన కట్టరాదని సూచించారు.

## ఇండియా కూటమి కొనసాగాలి
## రాహుల్ గాంధీయే దానికి లీడర్ కావాలి
## సీ-ఓటర్ సర్వేలో వెల్లడి



ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు - ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్- పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు.

దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పరిపాలిస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు -ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు. అయితే చెప్పుకోదగిన స్థాయిలో సీట్లను సాధించగలిగాయి. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు నెలకొన్నా.. ఎన్డీయేను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియాటుడే-సీ ఓటర్ సంయుక్తంగా %--%మూడ్ ఆఫ్ ది నేషన్- సర్వేను నిర్వహించాయి. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ మధ్యన 1,25, 123 మంది ఓటర్లను ఈ సర్వేలో భాగంగా ప్రశ్నించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26 శాతం మంది ఆ అలయెన్స్ అనవసరం అని భావించారు. ఇక, ఈ ఇండియా కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని అత్యధికంగా 24 శాతం మంది కోరుతున్నారు. ఇండియా కూటమికి నాయకురాలిగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉండాలని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రివాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్ట్ బాస్ అఖిలేష్ యాదవ్ (6 శాతం) ఉన్నారు. అలాగే సర్వే ప్రకారం.. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 343 సీట్లు (2024 ఎన్నికల్లో 292) వస్తాయని, ఇండియా కూటమికి 188 సీట్లు (2024 ఎన్నికల్లో 232 సీట్లు) వస్తాయని అంచనా వేశారు.

## రాష్ట్రపతి పాలన తొలిగా
## ఏ రాష్ట్రంలో ఎందుకు విధించారు?

**ఇంఫాల్:** మణిపూర్‌లో గురువారం(ఫిబ్రవరి 15) నుంచి రాష్ట్రపతి పాలన విధించారు. దీనికిముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి నెలకొంది. మణిపూర్‌లో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కొత్త నేత విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోనందున రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. దేశంలో ఎటువంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధిస్తారనే విషయానికొస్తే.. రాజ్యాంగాన్ని అమలు చేసే యంత్రాంగం విఫలమైనప్పుడు ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్రపతి పాలన విధించవచ్చని రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 చెబుతోంది. అలాగే ఆర్టికల్ 356 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్ర ప్రభుత్వాన్నయినా తొలగించి, ఆ రాష్ట్రాన్ని తన ఆధీనంలోకి తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రపతి పాలన విధించడానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం పరిపాలించలేని స్థితిలో ఉన్నప్పుడు లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచనలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనప్పుడు కేంద్రం ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేందుకు అవకాశం ఉంది. 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత నుంచి కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 356ను ఉపయోగిస్తూ వస్తోంది. దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1951 జూన్ 20న పంజాబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తొలిసారిగా ఆర్టికల్ 356ను ఉపయోగించారు. ఆయన పంజాబ్ కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని రద్దు చేసి, రాష్ట్రపతి పాలన విధించారు.

# 'ఇంకా కోట్ల మంది వస్తున్నారు.. మహా కుంభమేళాను పొడిగించండి'

ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాను ఇప్పటిదాకా(శుక్రవారం సాయంత్రానికే) 50 కోట్ల మంది హాజరైనట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది అమెరికా, రష్యా లాంటి అగ్రరాజ్యాల జనాభా కంటే అధికం. అయితే.. మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో కుంభ మేళాను పొడిగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి!. కానీ, ఇప్పుడు నిర్వహిస్తున్న మహా కుంభమేళాతక్కువ రోజులు నిర్వహిస్తున్నారని అఖిలేష్ అంటున్నారు. మహా కుంభమేళా కోసం ఎంతో మంది ఆశగా ప్రయాగ్‌రాజ్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. ఈసారి మహా కుంభమేళాలో తొక్కిసలాట విషాదం నెలకొంది. జనవరి



చివరి వారంలో మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద ఎగబడడంతో బారికేడ్లు విరిగిపడ్డాయి. దీంతో తొక్కిసలాట జరగ్గా ముప్పై మంది మరణించారు. అయితే.. మృతుల సంఖ్యను యూపీ ప్రభుత్వం దాస్తోందని అఖిలేష్ ఆరోపించారు. అంతేకాదు.. నిర్వహణ విషయంలో యోగి సర్కార్ విఫలైమందని, భారత సైన్యానికి కుంభమేళా బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు కూడా. మహా కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడం లేదు. రైళ్లు, బస్సులు నిండిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. కిందటి వారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ప్రయాగ్‌రాజ్ రూట్‌లో నెలకొనడం చూశాం. ఇంకోవైపు.. జనాల తాకిడితో ప్రయాగ్‌రాజ్ సంగమ రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసేశారు. ఇదిలా ఉంటే.. జనవరి 13వ తేదీన పౌష పూర్ణిమతో మహా కుంభమేళా ఆరంభమైంది. కుంభమేళా అయినా, మహా కుంభమేళా అయినా గ్రహాల స్థితిగతులు.. శాస్త్రాలను.. తదితరాలను అనుసరించి 45 రోజులపాటు కొనసాగుతాయి. ఈ ఏడాది మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.

## భారత్‌కు మరో వలసదారుల విమానం..
## ఏయే రాష్ట్రాల వారు ఉన్నారంటే..

అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు నుంచి ఆయన చాలా విషయాల్లో అగ్రెసివ్‌గా ముందుకెళ్తున్నారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. సంకెళ్లు వేసి మరీ వాళ్లను స్వదేశానికి పంపిస్తున్నారాయన. వలసల విషయంలో మిత్రదేశం భారత్‌తోనూ ఆయన ఇదే పంథాను కొనసాగిస్తున్నారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 104 మందిని రీసెంట్‌గా సైనిక విమానంలో ఇండియాకు పంపారు. రెండో విడతగా ఇవాళ మరో 119 మంది ఇక్కడికి రానున్నారు. అమెరికా నుంచి వస్తున్న సీ-17 మిలటరీ ఫ్లైట్ శనివారం రాత్రి 10.05 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ల్యాండ్ అవనుంది. ఇందులో అత్యధికులు పంజాబ్‌కు చెందినవారే కావడం గమనార్హం. 67 మంది పంజాబీలతో పాటు హరియాణాకు చెందిన 33 మంది, గుజరాత్ నుంచి 8 మంది, ఉత్తర్ ప్రదేశ్ నుంచి ముగ్గురు ఉన్నారు. అలాగే మహారాష్ట్ర, రాజస్థాన్‌కు చెందినవారు ఇద్దరు చొప్పున హిమాచల్ ప్రదేశ్, గోవా, జమ్మూ కశ్మీర్‌కు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున డిపోర్టేషన్ ఫ్లైట్‌లో ఉన్నారు. మొదట రెండు విమానాల్లో వలసదారులు రానున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు ఒకటి మాత్రమే వస్తోంది. రెండో దాని గురించి ప్రస్తుతానికి ఏ స్పష్టత లేదు. అక్రమ వలసలపై తగ్గేదే లేదని అంటోంది అమెరికా. ప్రతివారం అక్రమ వలసదారులను వాళ్ల స్వదేశాలకు పంపే ప్రక్రియ కంటిన్యూ అవుతుందని యూఎస్ అధికారులు అంటున్నారు. వీరంతా డంకీ రూట్‌తో పాటు ఇతర మార్గాల ద్వారా అగ్రరాజ్యంలోకి అక్రమంగా ప్రవేశించారని సమాచారం. కాగా, అక్రమ వలసదారుల విమానాలు అమృత్‌సర్‌లోనే ల్యాండ్ అవడంపై వివాదం చెలరేగుతోంది. పంజాబ్ ప్రతిష్ట దిగజార్చేందుకే కేంద్ర సర్కారు ఇలా చేస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు. అహ్మదాబాద్‌లో ఎందుకు ల్యాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. అయితే ఈ ఆరోపణల్ని బీజేపీ నేతలు కొట్టిపారేస్తున్నారు. యూఎస్ వెనక్కి పంపుతున్న వారంతా భారతీయులేనని.. అమృత్‌సర్‌లో ల్యాండ్ అవడం పెద్ద విషయం కాదని అంటున్నారు. దీన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అక్రమ మార్గాల్లో వెళ్లడానికి ప్రజలు రిస్క్ చేయడానికి కారణం ఏంటో అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు.

ANNOUNCEMENT TO THE SHAREHOLDERS OF

**MIZZEN VENTURES LIMITED**

(Formerly known as Jyothi Infraventures Limited) ("MVL"/ "TARGET COMPANY" / "TC")
(Corporate Identification No. L70200TG1995PLC019867)
Registered Office: Flat No 704, D Block Tower A, Aparna heights, Kondapur Main Road, Laxmi Nagar, Kondapur, K. V. Rangareddy, Serilingampally, Telangana, India, 500084;
Phone No.: +91- 8639410322; Email id: cs@jyothiinfra.com; Website: www.jyothiinfra.com

This Advertisement is being issued by Navigant Corporate Advisors Limited, on behalf of Mr. Sandeep Dsilva ("Acquirer-1"), Mr. Anil Anand Khot ("Acquirer-2"), Mr. Nimesh Sahadeo Singh ("Acquirer-3"), Mr. Chetan Mehrotra ("Acquirer-4"), Mr. Rajiv Jaisukhlal Vaghani ("Acquirer-5") and Mr. Hiren Kishor Deshpande ("Acquirer-6") (Acquirer-1, Acquirer-2, Acquirer-3, Acquirer-4, Acquirer-5 and Acquirer-6 hereinafter collectively referred to as the "Acquirers") in respect of Open Offer ("**Offer**") for the acquisition up to 57,21,300 Equity Shares of Rs. 10/- each representing 26.01% of the expanded equity and voting share capital of the Target Company. The Offer Opening Public Announcement pursuant to Detailed Public Statement ("**DPS**") and the Public Announcement ("**PA**") made by the Acquirers have appeared in Financial Express - English Daily (all editions); Jansatta - Hindi Daily (all editions); Pratahkaal - Marathi Daily (Mumbai edition); Prajajyothi - Telugu Daily – (Rangareddy -Telangana edition) on 06th February, 2025.

1. Acquirers have completed the dispatch of the Physical Letter of Offer on 30th January, 2025 to such shareholders whose email addresses were not registered with Target Company pursuant to regulation 18(2) of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended ("**SEBI (SAST) Regulations**")
2. Various Letter of Offers are returning undelivered. Hence it is to be reiterated that copy of the LOF is also available on the website of Securities and Exchange Board of India (SEBI), www.sebi.gov.in and also on the website of Manager to the Offer, www.navigantcorp.com.
3. Shareholders who have not received the Letter of Offer can tender the shares in accordance with procedure described in clause 9.15 on 35 of Letter of Offer, which is reproduced as below:

**Procedure for Tendering the Shares in case of Non-Receipt of the Letter of Offer:**

Persons who have acquired equity shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified date, or those who have not received the letter of offer, may also participate in this Offer. A shareholder may participate in the Offer by approaching their broker and tender Equity shares in the Open Offer as per the procedure mentioned in this Letter of Offer or in the Form of Acceptance-cum-Acknowledgement. The Letter of Offer along with Form of Acceptance-cum-Acknowledgement will be dispatched to all the eligible shareholders of the Target Company as on the Identified date. In case of non-receipt of the Letter of Offer, such eligible shareholders of the Target Company may download the same from the SEBI website (www.sebi.gov.in) or BSE website (www.bseindia.com) or Merchant Banker website (www.navigantcorp.com) or obtain a copy of the same from the Registrar to the Offer on providing suitable documentary evidence of holding of the Equity shares of the Target Company. Alternatively in case of non-receipt of the Letter of Offer, shareholders holding shares may participate in the Offer by providing their application in plain paper in writing signed by all shareholder, stating name, address, number of shares held, client Id number, DP name, DP ID number, number of shares tendered and other relevant documents such as physical share certificates and Form SH-4 in case of shares being held in physical form. Such Shareholders have to ensure that their order is entered in the electronic platform to be made available by the BSE before the closure of the Offer.

Capitalized terms used in this announcement, but not defined, shall have the same meaning assigned to them in the PA, DPS and LOF.

**ISSUED BY MANAGER TO THE OFFER FOR AND ON BEHALF OF THE ACQUIRERS**

Navigant
Reinventing Business

**NAVIGANT CORPORATE ADVISORS LIMITED**
804, Meadows, Sahar Plaza Complex, J B Nagar, Andheri Kurla Road, Andheri East, Mumbai - 400059.
Tel No. +91 22 4120 4837 / 4973 5078
**Email id:** navigant@navigantcorp.com
**Website:** www.navigantcorp.com
**SEBI Registration No:** INM000012243
**Contact person:** Mr. Sarthak Vijlani

**Place : Mumbai**
**Date : February 14, 2025**

# పులివెందులలో పాగా సాధ్యమేనా

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం వచ్చాక పులివెందులలో తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా ముందుకు పులివెందుల మున్సిపల్ పీఠంపై ఫోకస్ పెట్టారు. గత ఎన్నికల్లో 33 కౌన్సిల్ సీట్లను క్లీన్‌స్వీప్ చేసి వైసీపీనే మున్సిపల్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకుంది. ఇప్పుడు పసుపు దళం రచిస్తున్న ప్లాన్‌తో వైసీపీ కంచుకోటలో లీడర్లు ఫ్యాన్ స్విచ్చాప్ చేసి అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఈ దెబ్బతో వైసీపీ అయోమయంలో పడుతోంది.ఇప్పుడు ఇద్దరే రాబోయే రోజుల్లో ఎందరో..ఈ డైలాగ్ ఇప్పుడు ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. ఓ కౌన్సిలర్ రాజీనామా చేయగా..ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లను చేర్చుకుంది టీడీపీ. మరో ఎనిమిది మంది వైసీపీ కౌన్సిలర్లు కూడా తమతో టచ్లో ఉన్నారని చెబుతున్నారు తెలుగు తమ్ముళ్లు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ టికెట్లు ఇస్తామని భరోసా ఇచ్చి మరీ కౌన్సిలర్లను చేర్చుకుంటుందట టీడీపీ. ప్రస్తుత పొలిటికల్ డెవలప్మెంట్స్ చూస్తుంటే పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ పీఠంపై టీడీపీ సీరియస్గానే ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.పులివెందులలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో 32 స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంది. ఆ నియోజకవర్గంలో టీడీపీకి ఇది అతి పెద్ద చారిత్రాత్మక విజయం. టీడీపీ ఒకటి రెండు సీట్లు గెలిస్తే మహా గొప్ప అన్నట్లుగా ఉండేది. కానీ ఇప్పుడు వార్ వన్ సైడ్ అన్నట్లుగా నీటి సంఘాల ఎన్నికల్లో సత్తా చాటిందిఆ ఫలితాల తర్వాత మంచి ఉపుమీదున్న టీడీపీ.. పులివెందుల మున్సిపాలిటీ పీఠం కోసం ఆపరేషన్ స్పీడప్ చేసింది. దాంతో కంచుకోటను కాపాడుకోవడానికి జగన్ ఏం చేయబోతున్నారన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్గా మారింది. సొంత ఇలాఖలో మున్సిపల్ పీఠం వదులుకుంటే చాలా నియోజకవర్గాలపై ఇదే ప్రభావం పడే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పం మీద ఫోకస్ చేశారు జగన్. అక్కడ లోకల్ బాడీస్తో పాటు మున్సిపాలిటీల్లో పాగా వేసే ప్రయత్నం చేశారు. భరత్ అనే వైసీపీ నేతను ఎమ్మెల్సీ చేసి ఏకంగా చంద్రబాబును ఓడించేందుకు మాస్టర్ స్కెచ్ వేసి ఫెయిల్ అయింది ఫ్యాన్ పార్టీ అధిష్టానం. అయితే అప్పుడు జగన్ ఫాలో అయిన ప్లాన్నే ఇప్పుడు టీడీపీ ఇంప్లిమెంట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. జగన్ కుప్పం మీద కాన్సంట్రేట్ చేస్తే..టీడీపీ పులివెందుల నియోజకవర్గంలో గేమ్ స్టార్ట్ చేసిందంటున్నారు.వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ నుంచి బలమైన అభ్యర్థిని పెట్టి..జగన్కు టఫ్ ఫైట్ ఇవ్వాలనుకుంటోందట టీడీపీ. గెలుపోటములు పక్కన పెడితే వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉండొద్దని వ్యూహాలు రచిస్తోందట. అందుకే బలమైన వైసీపీ నేతలను టీడీపీలో చేర్చుకోవడానికి లోకల్ లీడర్లతో ఆపరేషన్ చేయిస్తోంది. స్థానిక పరిస్థితులపై టీడీపీ అధిష్టానం ఎప్పటికప్పుడు ఆరా తీస్తోందట. అందులో భాగంగానే జగన్కు సన్నిహితులుగా, వైసీపీ బలమైన నేతలుగా ఉన్నవారిని లైన్లో పెట్టి..వరుసగా కండువాలు కప్పే ప్లాన్ చేస్తోందట టీడీపీ.టీడీపీ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పులివెందులలో రాజకీయంగా ఎలాంటి పైచేయి సాధించలేకపోయింది. ఆ లోటును ఈ టర్మ్లో తీర్చుకోవాలని భావిస్తోందట సైకిల్ పార్టీ. జగన్ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టి..పులివెందులలో టీడీపీ జెండా రెపరెపలాడించాలని ఫిక్స్ అయిందట. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాయలసీమలోని 52 సీట్లలో కేవలం ఏడు సీట్లు మాత్రమే గెలుచుకుంది వైసీపీ.వైఎస్సార్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి కడప జిల్లాలో 10 సీట్లకు గాను కూటమికి 7 సీట్లు వస్తే వైసీపీ స్థానాలతోనే సరిపెట్టుకుంది. అప్పటి నుంచి రాయలసీమ నాలుగు జిల్లాలపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెట్టింది కూటమి సర్కార్. ప్రత్యేక కడప జిల్లాలో జగన్ ఆధిపత్యానికి బ్రేకులు వేసేలా..ఇప్పుడు ఏకంగా పులివెందుల నుంచే యాక్షన్ స్టార్ట్ చేసింది. టీడీపీ వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి మరి.రాష్ట్ర పశు సంవర్థక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గుడ్లనునాశనం చేయడం జరిగిందన్నారు. మరో రెండు మూడు ఫౌల్ట్రీలో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టినట్టు వివరించారు.

# బాబు డేంజర్ గేమ్.. కంట్రోల్ తప్పిన లోకేష్!

ఎలాగైతేనేం.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు.. మంత్రి అయిన లోకేష్‌లు తమ కక్ష తీర్చుకున్నారు. కాకపోతే వారు ధైర్యంగా కాకుండా చాటుమాటు కేసులు పెట్టి ప్రత్యర్థులను దెబ్బతీసే యత్నం చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్టు చేసి జైలుకు పంపించి వారు ఆనందపడుతుండొచ్చు. దావోస్‌లో తాను చెప్పినట్లు రెడ్ బుక్ చాప్టర్ మూడును ప్రయోగించానని లోకేష్ సంతోషపడుతుండొచ్చు. కానీ ఆయన ఒక ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారు.

రాజకీయాలలో ఇది ఏ మాత్రం పనికిరాదు. చంద్రబాబు ఇంతకాలం ఇలాంటి ఆటలు ఎన్ని ఆడినా.. తనకేమీ సంబంధం లేదన్నట్లు నటించేవారు. లోకేష్ అలాకాకుండా పచ్చిగా వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తోంది. దీనివల్ల ఆయన భవిష్యత్తులో ఏదైనా ఆపదలో చిక్కుకుంటే తనను తాను రక్షించుకోలేని పరిస్థితి రావచ్చు. ఆ సంగతిని గుర్తు పెట్టుకోవడం మంచిదని హితవు చెప్పినా.. అధికార కైపులో ఉన్న ఆయనకు వినిపించకపోవచ్చు.

రెచ్చగొట్టే మీడియా, భజంత్రీగాళ్ల మాటలు సమ్మగా ఉంటాయి. కాని అవి ఎక్కువకాలం ఉపయోగపడవు. వల్లభనేని వంశీ తప్పు చేశాడా? లేదా? అనేది ఇక్కడ చర్చకాదు. తప్పు చేసి ఉంటే అరెస్టు చేయడం, జైలులో పెట్టడం సాధారణంగా జరిగేవి. కాని అసాధారణమైన రీతిలో ఏపీ పోలీసులు స్పందిస్తున్న తీరు, డీజీపీ స్థాయిలో ఉన్నవారు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్న వైనం మాత్రం ఏపీ సమాజానికి మంచిది కాదు. ఇలాంటి వాటివల్ల జనంలో ఫ్రస్ట్రేషన్ పెరిగితే అనర్థాలు జరిగే అవకాశం ఉంటుంది. ఆ సంగతిని అంతా గుర్తుంచుకోవాలి.

వంశీ గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి చేయించారన్నది అభియోగం కావొచ్చు. అంతవరకు కేసు పెడితే పెట్టవచ్చు. కాని అంతకుముందు.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏమిటి?. వంశీనికాని, గన్నవరం వైఎస్సార్సీపీ కార్యకర్తలను కాని టీడీపీ నేతలు రెచ్చగొట్టారా? లేదా?. వంశీని అనరాని మాటలు అన్నారా? లేదా?. అయినా టీడీపీ ఆఫీస్ పై దాడి చేయాలని ఎవరూ చెప్పరు. అప్పట్లో విజయవాడ నుంచి ఒక టీడీపీ నేత గన్నవరం దండెత్తివెళ్లారా? లేదా?. ఫలితంగా ఉద్రిక్తతలు ఏర్పడ్డాయా? లేదా?. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను అభ్యంతరకర భాషలో ఆ టీడీపీ నేత దూషించారా? లేదా?. చివరికి ఈ గొడవలు చిలికి, చిలికివానగా మారి వంశీ కుటుంబ సభ్యులను టీడీపీ సోషల్ మీడియాలో అనరాని మాటలతో వేధించారు. ఆ క్రమంలో చంద్రబాబు(%జష్ణుఅంతీఖుఎబ%) కుటుంబ సభ్యులపై వంశీ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ తర్వాత ఆయన రియలైజ్ అయి క్షమాపణ కూడా చెప్పారు. అయినా టీడీపీ నేతలు ఆయనను వెంటాడుతూనే ఉన్నారు.

ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే.. టీడీపీ ముఖ్యనేతల కుటుంబాలలోని వారిని ఎవరైనా ఏమైనా అంటే గోలగోలగా ప్రచారం చేసే ఆ పార్టీవారు.. ఎదుటివారి కుటుంబాలపై నీచంగా కామెంట్స్ పెడుతుంటారు. టీడీపీ చంద్రబాబు కబ్జాలోకి వచ్చిన తర్వాత ప్రత్యర్థి రాజకీయ పార్టీలవారిని వ్యక్తిగత హననం చేయడం ఒక లక్షణంగా మార్చుకుంది. చంద్రబాబు తాను సత్యసంధుడనైనట్లు, ప్రత్యర్దులు విలువలు లేని వ్యక్తులన్నట్లు మాట్లాడుతూ మీడియాలో వార్తలు వచ్చేలా చేసుకోవడంలో నేర్పరి అని చెప్పాలి.

తొలుత ఆయనే రెచ్చగొడతారు. లేదా ఆయన పార్టీవారితో రెచ్చగొట్టిస్తారు. దానికి ప్రతిస్పందనగా ప్రత్యర్ధి పార్టీవారు తీవ్ర స్థాయిలో స్పందిస్తే.. దానినే విస్తారంగా వ్యాప్తి చేసి.. 'చూశారా!నన్ను అంత మాట అన్నారో?' అంటూ సానుభూతి పొందే యత్నం చేస్తుంటారు. దానికి ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి మీడియా తాన అంటే తందానా అంటాయి. గత సీఎం జగన్‌ను చంద్రబాబు కాని, లోకేష్ కాని ఎన్నేసి మాటలు అన్నారు!. 'సైకో' అనే పదంతో మొదలు పెడితే.. అనేక అభ్యంతరకర పదాలు వాడడానికి ఎప్పుడూ వెనుకాడలేదు. అయినా అప్పటి ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. నిజానికి ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తే.. ఆరోజుల్లో రెడ్ బుక్ పేరుతో అనేక చోట్ల పోలీసు అధికారులను, ఆయా నేతలను లోకేష్ బెదిరించిన వైనంపైనే ఎన్నో కేసులు పెట్టి ఉండవచ్చు. కాని అప్పుడు దానికి సంబంధించిన కేసులే పెట్టలేదు. పోలీసు అధికారులు కోర్టులో దీనిపై పిటిషన్



వేసినా అది విచారణకే వచ్చినట్లు లేదు.

కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో లోకేష్ పేరుతో సాగుతున్న ఈ అరాచకం ఒక కొత్త ట్రెండ్‌గా మారింది. వచ్చేసారి టీడీపీ ప్రభుత్వం ఓడిపోయి.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిందంటే ఇంతకన్నా ఎక్కువగా రెడ్ బుక్ టీడీపీవారికి చుట్టుకుంటుందన్న సంగతి మర్చిపోకూడదు. దీనిని వైఎస్సార్‌సీపీ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ కూడా ఈ విషయాన్ని స్పష్టంగా చెబుతూ మాస్ వార్నింగ్ ఇస్తున్నారు. అన్యాయంగా ,అక్రమంగా తమ పార్టీవారిని వేధించేవారందరి సంగతి తేల్చుతామని జగన్ చెబుతున్నారు. చట్టబద్దంగానే చేస్తామని ఆయన కూడా అన్నారు.

చంద్రబాబుకు ఈ విషయాలు తెలియనివి కావు. కాని ఆయన చేతిలో ఏమి ఉన్నట్లు లేదు. లోకేష్ బ్యాచ్ తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నా.. వారించలేకపోతున్నారు. ఫలితంగా ఆయన కూడా బాధ్యత వహించవలసి వస్తోంది. తద్వారా ఏపీ ఇమేజీనే చంద్రబాబు, లోకేష్‌లు నాశనం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామికవేత్తలను బెదిరిస్తున్నారు. వీరి కక్షలకు తోడు ఎల్లో మీడియా పనిలో పనిగా తమ కక్షలు తీర్చుకుని టీడీపీని మరింత గబ్బు పట్టిస్తోంది. ఎల్లో మీడియా రాసే చెత్త వార్తలకు ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాల్సి వస్తోంది. అందులో వాస్తవం ఉంటే తప్పు లేదు. కాని వారు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిసినా.. కూటమి ప్రభుత్వం నిస్సహాయంగా ఈనాడు, ఆంధ్రజ్యోతి యాజమాన్యాలు లేదంటే ఆ ప్రతినిధులు ఆడించినట్లు ఆడక తప్పడం లేదు.

వంశీ విషయానికి వస్తే ఆయనపై ఏ కేసు పెట్టాలి. చంద్రబాబు,లోకేష్ లు నిజంగానే తమ మనోభావాలు గాయపడ్డాయని అనుకుంటే తమ కుటుంబంలోని వారిపై చేసిన వ్యాఖ్యల మీద కేసు పెట్టాలి. ఎందుకంటే ఆ పాయింట్‌ను తమ రాజకీయ అవసరాల కోసం అదే పనిగా వాడుకున్నారు కనుక. ఆ క్రమంలో తమ కుటుంబానికి ఇబ్బంది అని తెలిసినా పదే,పదే ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చాక మాత్రం ఆ విషయం జోలికి వెళ్లలేదు. చంద్రబాబు, లోకేష్‌లను ఎవరో ఏదో అన్నారని, తమ మనోభావాలు దెబ్బతిన్నాయని కేసులు పెడుతున్న టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు కుటుంబానికి జరిగిన పరువు నష్టంపై మనోభావాలు దెబ్బతిన్నాయా, లేదా? దీనిపై పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు?. నిజంగానే ఆ పాయింట్‌ను పైకి తీసుకువస్తే.. వంశీ కుటుంబ సభ్యులపై టీడీపీవారు చేసిన అసభ్యకర, అసహ్యకర పోస్టింగ్‌లు, మాజీ సీఎం జగన్ కుటుంబంపై పెట్టిన నీచాతినీచ పోస్టింగులు అన్ని జనం దృష్టికి వస్తాయని సందేహించారా?. చంద్రబాబు,లోకేష్ లకు చిత్తశుద్ధి ఉంటే తమ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై కేసు పెట్టి ఉండాలి. అలాగే వంశీ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు కూడా తీసుకోవాలని చెప్పగలగాలి. ఆ పని చేయకుండా ఏదో ఒక పిచ్చి కేసులో వంశిని ఇరికించాలని చూడడం పిరికితనంగా కనిపిస్తుంది.

టీడీపీ ఆఫీస్(%ఱణూ ాటటఱఎవ%) పై దాడి కేసులో వంశీ ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఆ మీదట కారణం ఏమైనా కాని దాడి కేసు ఫిర్యాదుదారు అసలు తనకు సంబంధం లేదని, తనను ఎవరూ దూషించలేదని కోర్టులో అఫిడవిట్ వేయడంతో ప్రభుత్వం పరువు పోయింది. నిజానికి చాలా కేసులలో రెడ్ బుక్ ఆదేశాల ప్రకారం ఎవరో ఒకరితో బలవంతంగా కేసులు పెట్టించి విపక్షంవారిని అరెస్టులు చేస్తుంటారు. ఈ కేసులో ఫిర్యాదుదారు ఎదురుతిరిగారు. దానిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు-లోకేష్ రెడ్‌బుక్ సర్కార్ హుటాహుటిన పోలీసులపై గుడ్లురిమి, ఫిర్యాదుదారు సోదరుడు ఒకరిని పట్టుకుని వంశీపై కిడ్నాప్ తదితర కేసులు పెట్టించి ఆగమేఘాలపై అరెస్టు చేసింది. తద్వారా తన అహాన్ని లోకేష్ తీర్చుకుని ఉండవచ్చు. కాని అది చట్టబద్దంగా చేయాలి తప్ప మొరటుగా ఇలా చేస్తే అది ఫ్యాక్షన్ రాజకీయంగా మారుతుంది. రాయలసీమలోనే ఈ తరహా ఫ్యాక్షన్ రాజకీయం ఉంటుందని అనుకుంటారు. కాని దానిని ప్రభుత్వమే కృష్ణా జిల్లాకు కూడా తీసుకు వచ్చినట్లు విమర్శలు వస్తున్నాయి.

వంశీపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయని రిమాండ్ రిపోర్టులో రాశారట. 2019 ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వ ఓటమి వరకు ఆయన ఆ పార్టీ తరపునే పని చేశారు కదా!. ఒకసారి ఎంపీగా పోటీచేసి ఓడిపోయినా.. తదుపరి రెండుసార్లు ఎమ్మెల్యేగా టీడీపీ పక్షాన గెలిచారు కదా?. మరి అన్ని కేసుల వ్యక్తిని ఎందుకు టీడీపీ ప్రోత్సహించింది?.. అంటే దానికి జవాబు ఉండదు. టీడీపీ నేతలు కొందరు ఆయనను పశువు అని, అదని తిడుతున్నారు. మరి అదే నిజమైతే ఆ పశువుతో పాటు సుమారు రెండు దశాబ్దాలు కలిసి నడిచినవారు ఏమవుతారు!. అసలు దాడి కేసు ఏమిటి?. ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం ఏమిటి?ఈ చట్టం కింద అయితే వెంటనే బెయిల్ రాకుండా చేయవచ్చన్నది వ్యూహం. ఇందుకోసం పనికట్టుకుని ఆ వర్గానికి చెందినవారిని తీసుకు వచ్చి కేసులు పెట్టిస్తున్నారన్న అభిప్రాయం ఉంది.

ప్రస్తుతం అధికారం ఉంది కనుక టీడీపీ-జనసేన కూటమికి నేతలు ఎన్ని అరాచకాలు చేసినా పోలీసులు కేసులు పెట్టకపోవచ్చు. కానీ అది పోయిన రోజు వారిపై కూడా ఇలాంటి కేసులు వచ్చే అవకాశం ఉంటుంది కదా!. పోలీసులు తన పట్ల అనుచితంగా వ్యవహరించారని, వారి నుంచి తనకు ప్రాణ హాని ఉందని వంశీ మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేశారు. దానిపై కోర్టువారు ఎలా స్పందిస్తారో తెలియదు. ఏది ఏమైనా వంశీని ఇప్పుడు అరెస్టు చేసినా.. రేపు కొడాలి నాని ,పేర్ని నాని వంటివారిపై రెడ్ బుక్ ప్రయోగించినా అది తాత్కాలికమే అవుతుంది. మరి జగన్ ప్రభుత్వం(%ఝుస్త్రుఅ +శీజవతీఅవవత్%) కూడా టీడీపీ నేతలపై కేసులు పెట్టింది కదా? అని అనవచ్చు. వాటిలో మెజార్టీ కేసులు పూర్తి ఆధారాలతో పెట్టినవే. దర్యాప్తులో వాస్తవం అని తేలిన తర్వాతే ఆ కేసులు పెట్టారు. ఉదాహరణకు స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబును అరెస్టు చేశారు. ప్రభుత్వ నిధులు అక్రమ మార్గాల ద్వారా టిడిపి ఆఫీస్ అక్కౌంట్ కు చేరాయని సిఐడి విచారణలో తేలిందా?లేదా?. ఆ విషయంపై ఇంతవరకు టీడీపీ సమాధానం ఎందుకు ఇవ్వలేదు. ఆ మాటకు వస్తే 2019లో టీడీపీ ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత చంద్రబాబు పీఎస్ ఇంటిపై ఆదాయపన్ను శాఖ అధికారులు దాడి చేసి.. రూ.2 వేల కోట్ల అక్రమాలు జరిగాయని ప్రకటించిందా? లేదా?. దానిపై ఇంతవరకు నోరు తెరిచారా?. అలాగే రాజధానికి సంబంధించిన అనేక కేసులలో సాక్ష్యాలు సేకరించడానికే కొన్ని సంవత్సరాలు తీసుకున్నారు. ఆ తర్వాతే చర్యలు చేపట్టారు. అంతే తప్ప ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎవరినిపడితే వారిని అరెస్టు చేయలేదు. అయినా ఆ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారే. ఇప్పుడు అసలు వాస్తవాలు,విచారణలతో నిమిత్తం లేకుండా.. ఏదో రకంగా కేసులు పెట్టడం, విధ్వంసాలకు పాల్పడడం, వేధింపులకు గురి చేయడం నిత్యకృత్యంగా మార్చుకున్నారే. పైగా రెడ్ బుక్ చాప్టర్ 3 ప్రారంభించామని ఏ మాత్రం భీతి లేకుండా చెప్పుకున్నారే!. ఇదేనా ప్రజాస్వామ్యం. సూపర్ సిక్స్,ఇతర హామీలు నెరవేర్చలేక.. ఇలాంటి రాజకీయాలు చేయడం శోచనీయం. అసలు పని మానేసి ప్రభుత్వం ఈ విధంగా రాజకీయ రాక్షసపాలన సాగిస్తే ఏదో ఒక రోజు అదేవారి

## అధికారంలో ఉన్నప్పుడు రెచ్చిపోయారు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రతిపక్ష నేతలు, ప్రజా నాయకులు వెళితే వారిని ఇబ్బందులకు గురి చేసి వేధించారని ఆగ్రహించారు.

అప్పటి ప్రతిపక్ష నేతైన చంద్రబాబు నాయుడిని సైతం బయటకు రానివ్వకుండా ఇంటి గేట్లను తాళ్లతో కట్టారని ఆరోపించారు. ప్రెస్ మీట్ పెట్టి వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తే కేసులు పెట్టారని మండిపడ్డారు. జగన్ సర్కార్‌లో మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాలపై దాడులు చేశారని ఆగ్రహించారు. ఓ ఎస్సీ వ్యక్తిని కిడ్నాప్ చేసి కేసు విత్ డ్రా చేయించిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే వంశీ అని లోకేశ్ మండిపడ్డారు. కిడ్నాప్ కేసు.. వల్లభనేని వంశీని జైలుకు పంపిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాలూ త్వరలో బయటకు వస్తాయని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు, టీడీపీ కార్యకర్తలను వైసీపీ నేతలు, అధికారులు ఇబ్బంది పెట్టారని, వాళ్లపైనా న్యాయపరమైన చర్యలు ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని యువగళం సందర్భంగా 90 బహిరంగ సభల్లో రెడ్ బుక్ గురించి చెప్పినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.

కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో డీటీపీ ఆపరేషన్ సత్యవర్ధన్.. పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును వెనక్కి తీసుకోవాలని వైసీపీ నేత వల్లభనేని వంశీ అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కిడ్నాప్ ఘటనపై కేసు నమోదు చేసిన విజయవాడ పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వల్లభనేని వంశీ, ఎలినేని రామకృష్ణ, లక్ష్మీపతి, వంశీబాబు, గంటా వీర్రాజును అరెస్టు కాగా.. వీరంతా ప్రస్తుతం రిమాండ్ ఖైదీలుగా జిల్లా జైలులో ఉన్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో 12 మంది కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్ షష్ట షణ్ముఖ యాత్ర పూర్తి



-మొదటిపేజీ తరువాయి

ఆలయంను దర్శించుకున్నారు. కుమారుడు అకీరానందన్ తో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ వెంట అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ ఆనంద్ సాయి ఉన్నారు.

**తిరుత్తణి దర్శనంతో యాత్ర పూర్తి**

మురుగన్ దర్శనం అనంతరం పవన్ కళ్యాణ్ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. షష్ట షణ్ముఖ యాత్రలో భాగంగా ఇప్పటివరకు అయిదు సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయాల దర్శనం పూర్తయిందని, తిరుత్తణిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి క్షేత్ర సందర్శనతో షణ్ముఖ యాత్ర పూర్తవుతుందని చెప్పారు.

**పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు...**

మురుగన్ దర్శనం అనంతరం బయలుదేరిన పవన్ కళ్యాణ్ ఆలయ పారిశుధ్య కార్మికులను చూసి తన కాన్వాయ్ ను ఆపి వారితో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో సెల్ఫీలు దిగి ఆర్థిక సాయం అందించారు. అంతకుముందు తమిళనాడు పర్యటనలో మధుర మీనాక్షి అమ్మవారిని, సోమసుందరేశ్వరుడిని దర్శించుకుని చీరసారెలు, ఫల పుష్పాలు సమర్పించారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దక్షిణ భారత దేశంలోని ఆలయాల సందర్శన చేపట్టిక పవన్ కళ్యాణ్ కేరళలోని ఆలయాలను సందర్శన అనంతరం తమిళనాడులోని ఆలయాలను పవన్ సందర్శించారు. తమిళనాడులోని పళని మురుగన్ ఆలయాన్ని, తిరుప్పరకుం డ్రంలో ఉన్న శ్రీ మురుగన్ స్వామి ఆలయాన్ని, వేద పాఠశాలను సందర్శించారు. తమిళనాడులోని తంజావూరు, కుంభకోణం, తిరుచ్చెందూర్ ఆలయాలను సందర్శించారు.

## గిరిజన చట్టాలను కాపాడతాం



-మొదటిపేజీ తరువాయి

మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## సంపాదకీయం

# నూతన విద్యావిధానమంటే స్కూళ్లు మూయడమేనా?

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవలనే జిల్లాల వారీగా విద్యా సంబంధమైన సమాచారాన్ని విడుదల చేసింది. దాంతోపాటే 2023లో–24లో మొత్తం విద్యార్థుల నమోదు డేటా కూడా వుంది. విద్యారంగంలో ఏదో గొప్ప అభివృద్ధి వచ్చేసినట్టుగా ప్రభుత్వం చెప్పుకుంటున్న గొప్పల పస ఏమిటో ఈ సమాచారం తేల్చివేసింది. అంతకు ముందుతో పోలిస్తే 2023–24లో మొత్తం విద్యార్థుల నమోదు కోటికి పైగా తగ్గిపోయినట్టు చెబుతున్నది. 2023–24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదయ్యారు. అయితే 2018–19లో స్కూళ్లలో నమోదు 26.02 కోట్లుగా వుంది. తర్వాతి ఏడాది అంటే 2019–20లో ఇది 1.6 శాతం పెరిగి, 26.45 కోట్లకు చేరుకుంది. అంటే 42 లక్షల కంటే ఎక్కువ మంది అదనంగా చేరారన్నమాట. వెనక్కుపోతే 2012–13లో కూడా 26.3 కోట్ల నమోదుగా వుంది. 2012–24 మధ్య దేశ జనాభా పెరుగుదలను కూడా లెక్కలోకి తీసుకుంటే ఈ తగ్గుదల మరింత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. 2023–24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదు కావడాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. 21 లక్షల మంది పురుష విద్యార్థులు తక్కువగా నమోదు కాగా సంఖ్య పదహారు లక్షల మంది విద్యార్థినులు విద్యారంగాన్ని వదిలివెళ్లిపోయినట్టు చెబుతున్నది. నమోదు సంఖ్యను లెక్కగట్టడంలో గతంకన్నా మెరుగైన పద్ధతులు తీసుకువచ్చినట్టు మంత్రిత్వశాఖ పేర్కొంటున్నది. బహుశా అంతకు ముందు సంవత్సరాలతో పోలిస్తే సంఖ్యలు తగ్గిపోవడానికి ఇది కారణమై వుండొ చ్చునంటున్నది. అయితే ఈ తగ్గుదల ఆందోళనకరమైందనీ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆ శాఖే చెబుతున్నది. బీహార్ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఈ తగ్గుదల అత్యధికంగా వుందని గమనించడం చాలా ముఖ్యం. 2018–19లో బీహార్‌లో 2.49 కోట్లమంది విద్యార్థులు నమోదుకాగా ఇప్పుడు 2.13 కోట్లకు తగ్గిపోయారు (అంటే 35.65 లక్షల కంటే ఎక్కువగా తగ్గారు). ఉత్తర ప్రదేశ్‌లో 2018–19లో నమోదు 4.44 కోట్లు కాగా తాజా నివేదికలో ఈసారి 28.26 లక్షల మంది తగ్గి ఇప్పుడు 4.16 కోట్లకు చేరుకున్నారు. మహా రాష్ట్రలో గతంలో 2.32 కోట్ల మంది నమోదైతే తాజా నివేదికలో ఆ సంఖ్య 2.13 కోట్లకు పడిపోయింది. ఈ నివేదిక విడుదల తర్వాత ఈ తగ్గుదలకు కారణాలేమిటనే దానిపై వేర్వేరు నిపుణులు వేర్వేరు కారణాలు ముందుకు తెస్తున్నారు. విద్యా విధానంలో మార్పులు, ఆర్థిక కడగండ్ల పెరుగుదల, స్కాలర్‌షిప్ మొత్తాలు సకాలంలో విడుదల చేయకపోవడమో ఎగవేయడమో ముఖ్య కారణాలుగా వస్తున్నాయి. బీజేపీ ప్రభుత్వం మూడేళ్ల కిందట ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం ప్రయివేటు విద్యకే పెద్దపీట వేసింది. హర్యానా వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు ప్రయివేటు స్కూళ్లలో చేరిన విద్యార్థులకు సబ్సిడీలిచ్చి ప్రభుత్వ స్కూళ్లలో ఫీజులు పెంచాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యధిక భాగం (కాంగ్రెస్, బీజేపీ రెండింటి సర్కార్లు నడిచిన రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో సహా) ప్రభుత్వ స్కూళ్లను భారీ ఎత్తున మూసివేయడం లేదా కలిపేయడం జరిగింది. అంటే పిల్లలు మరీ ముఖ్యంగా పేద కుటుంబాలకూ దళితులకూ సంబంధించిన పిల్లలు వెళ్లవలసిన స్కూళ్లు దూరమై పోయాయి. ఎంత దూరమంటే వారు వెళ్లడమే మానుకునేంత. ఇక బాలికల విషయంలో అంత దూరం ప్రయాణించడంలో భద్రతా సమస్యలు మరింత నిరుత్సాహ పరుస్తున్నాయి. 2018–19 మధ్య 50 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని యు.డి.ఐ.ఎస్.సి (యుడైస్) 2022 నివేదిక పేర్కొంటున్నది. 2024లో యూపీ ప్రభుత్వం 27 వేల పాఠశాలలు మూసివేసింది. ప్రత్యేకించి బీహార్, మహారాష్ట్రలో ప్రయివేటు స్కూళ్లు ఉధృతంగా ప్రారంభమవుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో విద్యార్థుల నమోదు తగ్గడం, ఉత్తరప్రదేశ్‌లో స్కూళ్ల మూతలు చూస్తుంటే కేవలం ప్రయివేటు స్కూళ్లలో నమోదు పెరగడం ఒక్కటే సమస్యను పరిష్కరించలేదని అర్థమవుతుంది. విద్యార్థుల నమోదు పెంచడానికేగాక వారు కొనసాగేలా చూడాలన్నా ఉచిత ప్రభుత్వ విద్య అందించడం ఏకైక మార్గమని కేరళ అనుభవం మనకు నొక్కి చెబుతుంది. విద్య నాణ్యత పెంచేందుకూ అదే మార్గం. 2021–22లో కేరళలో స్థూల నమోదు నిష్పత్తి (జి.ఇ.ఆర్) 41.3 శాతంగా వుంది. జాతీయ సగటు 28.4 శాతం కన్నా ఇది చాలా ఎక్కువ. ఒక నిర్దిష్ట వయో బృందంలో ఉన్నత విద్యా భాగస్వామ్యం ఏ స్థాయిలో వుందో తెలుసుకోవడానికి జి.ఇ.ఆర్ కీలక సూచిక. తాజాగా 2023–24 నివేదికలో కూడా కేరళ నమోదు సంఖ్యలు ఎంతో ప్రోత్సా హకరంగా వున్నాయి. ఈ రాష్ట్రంలో బాలికల చేరిక అబ్బాయిలను మించి వుండటం నిజంగా ప్రశంసనీయమైన విషయం. విద్యారంగంపై ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం పెట్టే ఖర్చు, ఉపకార వేతనాలు సకాలంలో చెల్లించడం, స్కూళ్లలో ఆరోగ్యవంతమైన సుహృద్భావ పూర్వకమైన వాతావరణం కోసం కేటాయింపు ఇవన్నీ విద్యార్థుల నమోదు పెరగడానికి, నిలబడటానికి దోహదం చేస్తున్నాయి. యుడైస్ తాజా నివేదిక వెల్లడించే అంశాలు విద్యార్థుల సమస్యల కోణం నుంచి కూడా చూడాలి. ప్రత్యేకించి పేదలు సామాజికంగా అణగారిన వర్గాల పిల్లలు అనేక రాష్ట్రాల్లో ఎదుర్కొంటున్న పరిస్థితిని పరిశీలించాలి. చాలా స్కూళ్లలో అమ్మాయిలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు కూడా లేవని ఈ నివేదిక చెబుతున్నది. ఉన్నవాటిలో చాలా చోట్ల తలుపులు లేవు. చాలా బడుల్లో మంచినీటి సదుపాయం లేదు. అనేక స్కూళ్ల భవనాలు శిథిలావస్థలో వున్నాయి. తరగతి గదుల్లోకి వేటలుతురే రాదు. కుర్చీలు, టేబుళ్లు కూడా వుండవు. అనేక రాష్ట్రాల్లో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఉద్యోగులు పిల్లలపై అఘాయిత్యాలకు, లైంగిక దాడులకు పాల్పడిన ఘటనలు జరిగాయి. దేశంలో అత్యధిక చోట్ల స్కూళ్లలో కులవివక్ష సంఘటనలు లెక్కలేనన్ని జరిగాయి. విద్యారంగంలో విచారకరమైన ఈ పరిస్థితికి ఇవన్నీ కారణాలే. చాలా రాష్ట్రాల్లో ప్రస్ఫుటంగా కనిపించే పెద్ద లోపం ఏకోపాధ్యాయ పాఠశాలలు పెద్ద సంఖ్యలో వుండటం. ఉదాహరణకు ఒకే టీచరు నాలుగు నుంచి ఆరు క్లాసులు ఇంకా ఎనిమిది క్లాసులు కూడా చూసుకునే పరిస్థితి వుంది. ప్రభుత్వ నివేదికల ప్రకారం 2023–24లో భారత దేశంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 1,10,971 వున్నాయి. ఇలాంటి పాఠశాలల్లో 89 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే వున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, గోవా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా వున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా వుండగా కేరళలో కూడా కొన్ని వున్నాయి. కాని వాటిలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ. హిమాచల్ ప్రదేశ్‌లో ఏకోపాధ్యాయ పాఠశాలల్లో 20 మంది కన్నా తక్కువగా పిల్లలున్నారు. కేరళలోనైతే వాటిలో సగటున పదిమంది పిల్లలున్నారు. నిజానికి కేరళలో ఏకోపాధ్యాయ పాఠశాలలు అతి తక్కువగా వుండగా వాటిలో పిల్లల సంఖ్య కూడా దేశంలోకెల్లా తక్కువగా వుంది. సగటున ఒక ఏకోపాధ్యాయ పాఠశాలలో 70, బీహార్‌లోనైతే 96 మంది పిల్లలు వున్న పరిస్థితితో పోలిస్తే ఇది చాలా మెరుగు. అందువల్ల ఇక్కడ ప్రభుత్వ తాజా నివేదికలో ఆందోళన కలిగించేది పిల్లల నమోదు తగ్గిపోవడం ఒక్కటే కాదు. పాఠశాలల్లో వసతులు అధ్వాన్నంగా వుండటం, చాలా స్కూళ్లలో బోధనా ప్రమాణాలు కూడా దారుణంగా వుండటం. ఈ విషయంలోనూ కేరళ పరిస్థితి చాలా మెరుగ్గా వుంది. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సింది ఏమంటే కేరళలో ప్రభుత్వ పాఠశాలల్లో పారాటీచర్లు, కాంట్రాక్టు టీచర్ల నియామకమే లేదు. అక్కడ టీచర్ల ఉద్యోగాలు పర్మనెంటు పోస్టులు. వారు తమ బోధనా నైపుణ్యాన్ని బోధనా పద్ధతులను నిత్యం మెరుగు పర్చుకుంటుంటారు. ఆ ప్రక్రియపై పర్యవేక్షణా నిరంతరంగా సాగుతుంటుంది. దీంతో పోలిస్తే యూపీలో 24 వేల మంది కాంట్రాక్టు పద్ధతిలో ఆదేశాల ఉపాధ్యాయులు వున్నారు. ఎనిమిదో తరగతి వరకూ బోధించేందుకు గాను వీరికి రూ.7వేలిస్తారు. వారిలో చాలా మంది అవసరమైన అదనపు ఆదాయం కోసం టైలర్లు, ఆటో డ్రైవర్లు, దుకాణాల్లో సహాయకులుగా పని చేస్తుంటారు. అంతేగాక 1,42,000 విద్యా మిత్రలను కూడా వార్షిక కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకున్నారు. ఏ క్షణంలోనైనా ఉద్యోగం ఊడిపోవచ్చుననే భయంలో కొట్టుమిట్టాడే వారు బోధనపై శ్రద్ధ పెట్టడం ఊహకందని విషయం. ఇంతేగాక ప్రభుత్వ పాఠశాలల్లో లక్షమంది ప్రిన్సిపాళ్లు, టీచర్ల పోస్టులు ఖాళీ పడి వున్నాయి.

# భారతీయ సినిమా పితామహులు ఫాల్కే



దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గురించి భారత దేశములో తెలియని వారు ఉండరేమో. భారతీయ సినిమాకు గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. భారతీయ సినిమాకు పితామహుడుగా భావించబడే ఫాల్కే జన్మదిన సందర్భంగా 1963లో ఈ పురస్కారం ఏర్పాటు చేయబడింది. అయితే ఫాల్కే గురించి మాత్రం చాలా మందికి తెలియ దంటే ఆశ్చర్యం కలుగ మానదు. భారతీయ సినిమా పరిశ్రమ ప్రపంచంలోనే అతిపెద్ద పరిశ్రమలలో ఒకటి. ఎన్నో వేల కుటుంబాలకు జీవనాధారంగా ఉంటూ, కోట్ల ప్రజానీకానికి వినోదాన్ని, ఆటవిడుపునూ అందిస్తున్న సాధనం సినిమా. భారత సినీ పరిశ్రమకు ఆద్యునిగా పేరు గాంచింది దాదాసాహెబ్ ఫాల్కే. అతను అసలు పేరు ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే. 1896లో అతను బొంబాయి లోని వాట్సన్ హొటల్‌లో ఏసుక్రీస్తు చరితం పై ప్రదర్శించ బడిన సినిమాను చూడటం జరిగింది. ఆ ప్రభావంతో అతను హైందవ దేవతలను చూపుతూ సినిమాలు తియ్యాలన్న సంకల్పానికి వచ్చారు. 1913లో అతను తీసిన రాజా హరిశ్చంద్ర సినిమాతో మొదలైన అతను సినీ జీవితం 19 సంవత్సరాలు సాగింది. సినీ నిర్మాతగా, దర్శకుడుగా, స్క్రీన్‌ప్లే–రచయితగా ఈ కాలంలో అతను 95 చిత్రాలను, 26 లఘుచిత్రాలను రూపొందించారు.

1870లో నాసిక్‌లోని త్రయంబకేశ్వర్‌లో 1870 ఏప్రిల్ 30 న జన్మించారు. బొంబాయిలోని జెజె కాలేజ్ ఆఫ్ ఆర్ట్సులో, బరోడాలోని కళాభవన్ విద్యార్థి. మంచి చిత్రకారుడు, నాటకాల్లో మేకప్ వేశారు. మంచి మెజీషియన్ కూడా... ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఆ కాలంలోనే ప్రింటింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జర్మనీ వెళ్లాలనుకున్నారు. సినిమాకు సంబంధించిన వార్త ఒకటి పత్రికలో వచ్చింది. తనను ఆ వార్త బాగా ఆలోచింపజేసింది. మన దేశంలో కూడా సినిమాను ఎందుకు తీయకూడదు అనే ఆలోచన అతన్ని కుదురుగా ఉండనివ్వలేదు. తన వద్ద ఉన్న డబ్బు, మిత్రుల నుంచి తీసుకున్న అప్పు, జీవిత బీమా డబ్బు మొత్తం తీసుకొని సినిమా నిర్మాణానికి సంబంధించిన పరికరాలు కొనడానికి 1912లో ఇంగ్లాండ్ వెళ్లారు. అయితే ఫాల్కేకు తాను చరిత్ర సృష్టించ బోతున్నానని తెలియదు, అదే తన జీవితాన్ని పేదరికం లోకి నెట్టివేస్తుందనీ ఊహించలేదు. ఫాల్కే 1913లో రాజా హరిశ్చంద్ర, ఆదే సంవత్సరం మోహినీ భస్మాసుర, సత్యవాన్ సావిత్రి (1914) శ్రీకృష్ణ జననం (1918) కాళీయ మర్దన్ (1919) నిర్మించారు. ఆ తరువాత సినిమా రంగంలో క్రమంగా వ్యాపార ధోరణి మొదలైంది. దాంతో పాల్కే పక్కకు తప్పుకున్నారు. సినిమా ప్రేమ ఆయన్ని నిలువనివ్వలేదు. తన పలుకుబడి, పరిచయాలు ఉపయోగించి నిధులు సమీకరించి 1937లో గంగావతరణ సినిమా తీశారు. నిండా మునిగి పోయారు. సినిమాను వ్యాపారంగా చూసి ఉంటే ఆయన పరిస్థితి బాగానే ఉండేది. సినిమాను విపరీతంగా ప్రేమించి దెబ్బతిన్నారు. తన వారసులను పేదరికంలోకి నెట్టేశారు. ఆయన దేశానికి తీసుకు వచ్చిన సినిమాతో సినీ వ్యాపారులు కోట్లు సంపాదించారు. పాపులారిటీని, రాజకీయాల్లో పదవులు సంపాదించారు కానీ ఫాల్కే మాత్రం కఠిక దరిద్రంలో మరణించారు. ఆయన కుమారుడు ముంబై వీధుల్లో చిల్లర వ్యాపారిగా జీవితం గడిపారు. బాగున్న రోజుల్లో ఫాల్కే ఫోర్డ్ కారును ఉపయోగించే వారు. 1920 ప్రాంతంలో ఆ కారులోనే షూటింగ్‌కు వెళ్లేవారు. తిరిగి సినిమా తీయాలని నిర్ణయించుకున్న కాలంలో దాన్ని అమ్మేశారు. ఆ కారు పెళ్ళిళ్ల ఊరేగింపునకు ఉపయోగించారు. ఐదేళ్ల క్రితం ఈ కారు నాసిక్ డంప్ యార్డ్‌లో లభించింది. తొలి భారతీయ సినిమా కెమెరాను ఫాల్కే జర్మనీ నుంచి తెప్పించారు. అదేమైందో ఇప్పుడు ఎవరికీ తెలియదు. సినిమా నిర్మాణానికి ఎలాంటి ఏర్పాట్లు లేని కాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫాల్కే తొలి సినిమా తీశారు. ఫాల్కే భార్య సరస్వతి భారతీయ తొలి సినిమా రాజా హరిశ్చంద్ర నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. ఆమెనే తొలి భారతీయ సినిమా టెక్నీషియన్. సరస్వతి షూటింగ్ సమయంలో వెలుతురు కెమెరాపై పడకుండా బెడ్ షీట్‌ను అడ్డుగా పట్టుకుని ఉండేవారట. షూటింగ్‌కు కావలసినవన్నీ సమకూర్చేవారు. రాత్రి పూట క్యాండిల్ వెలుగులోనే ఈ సినిమాకు సంబంధించిన సాంకేతిక పనులు నిర్వహించే వారు. సినిమా బృందం 60–70 మందికి ఆమెనే వంట చేసి పెట్టేవారు. రాజా హరిశ్చంద్రలో హరిశ్చంద్రుని కుమారునిగా ఫాల్కే కుమారుడు బాలచంద్ర నటించారు. తొలి భారతీయ బాలనటుడు అతనే. శ్రీకృష్ణ జననం, కాళీయ మర్దన్‌లో బాల శ్రీకృష్ణునిగా మందాకిని నటించారు. ఆమె ఫాల్కే పెద్ద కూతురు. ఆమెనే తొలి భారతీయ బాలనటి. భారతీయ సినిమా రజతోత్సవ వేడుకల్లో దాదాసాహెబ్ ఫాల్కే ఒక అనామకుడిగా కూర్చోవడం చూసిన శాంతారాం ఆయన్ని గుర్తించి వేదికపైకి తీసుకు పోయి 1938లో అప్పటికప్పుడు వేదికపై ఐదువేల రూపాయల పర్స్ అంద జేశారు. ఆ డబ్బుతో ఫాల్కే తిరిగి సినిమా తీస్తాడేమోనని చాలా మంది భయపడ్డారు. ఎందుకంటే సినిమా అంటే ఆ మహనీయునికి అంత పిచ్చి. అందరూ ఒత్తిడి తెచ్చి ఆ డబ్బుతో నాసిక్‌లో ఒక ఇంటిని కొనిపించారు. అప్పటి వరకు ఫాల్కేకు సొంత ఇల్లు కూడా లేదు. ఆ ఇంటిలోనే తుది శ్వాస విడిచారు..1971 లో ఆయన గౌరవార్థం ఇండియా పోస్ట్ ప్రత్యేక స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. ఫిబ్రవరి 16, 1944 న మరణించారు. 90 సినిమాలను నిర్మించిన భారతీయ సినిమా పితామహుడు దరిద్రంతోనే కన్నుమూసినా, ఈ నాటికీ అతని జీవన మూల్యాలు ఆదర్శంగా, స్ఫూర్తినిచ్చేవిగానే ఉన్నాయి. అతని పేరు మీద జాతీయ అవార్డుల సంరంభం ప్రతి యేటా జరుగుతున్నా, ఆయన జీవిత చరమాంకం ఎంతటి దైన్యావస్థలో గడిచిందో ఎవరూ తలచక పోవటం శోచనీయం.

# అలుపెరుగని పోరాట యోధుడు

నరెడ్ల శ్రీనివాస్ అంటే తెలియకపోవచ్చు కాని, లోక్‌సత్తా శ్రీనివాస్ అనగానే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమే. చాలా మంది ఆయనను లోక్ సత్తా శ్రీనివాస్ అనే పిలిచేవారు. సామాజిక న్యాయం, ఉద్యమాలకు ఆయన కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచారు. ఉత్తర తెలంగాణలో గత ఆ నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన సామాజిక ఉద్యమా లతో ఆయన భాగస్వామ్యం లేని ఉద్యమమే లేదంటే అతిశయోక్తి కాదు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో గత పాతికేళ్లుగా ఆయనకు విడదీయరాని సంబంధం ఉంది. లోక్ సత్తా అంటే శ్రీనివాస్. శ్రీనివాస్ అంటే లోక్ సత్తా అని పేరెన్నిక గన్నారు. అవినీతి, అన్యాయాలు అక్రమాలపై నిరంతరమైన పోరాటాలు చేశారు. ఎన్నో విజయాలు సాధించారు. కరీంనగర్ లో ఉన్న అన్ని ఉద్యమ వేదికలు ఆయనవే. గత సామాజిక ఉద్యమా లతో ఆయనకు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. ఆయన ప్రతి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. వాస్తవానికి ఉద్యమాలను నిర్మించారంటే సమంజసంగా ఉంటుంది. ఉద్యమాల నిర్వహణలో అలుపెరగక, ఏనాడూ రాజీ పడక, మొక్కవోని ధైర్యంతో, చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో, అకుంఠిత కార్యదీక్ష తో, అంకిత భావంతో, అన్నింటినీ మించి చిత్తశుద్ధితో, ఉద్యమాలలో మమేకమైన పోరాట యోధుడు. 1955లో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామంలో నిరుపేద కుటుంబంలో నరెడ్ల శ్రీనివాస్ జన్మించిన శ్రీనివాస్... యూనియన్ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ, బ్యాంకు మేనేజర్ గా ప్రమోషన్ మీద కొంత కాలంగా రాష్ట్రం విడిచి వెళ్ళిన సందర్భంలోనూ, ఏనాడూ ఉద్యమ కార్యాచరణను ఆయన వదిలి పెట్టలేదు. వినియోగదారుల మండలి తరపున వందలాది కేసులు వేసి హక్కులను పరిరక్షిం చేందుకు కృషి చేశారు. అవినీతి అధికారులను ఏసీబీకి పట్టించడం లో కృషి చేసిన వారిని సన్మానించి ప్రోత్స హించేవారు. పాలకుల తప్పులను, ప్రభుత్వ పాలసీల్లోని లోపాలను ఎత్తి చూపడంలో, ప్రజాసమస్యలతో పాటు, సామాన్య బాధితుల న్యాయం కోసం పోరాడ డంలో ఆయన వ్యక్తిత్వం అనన్య సామాన్యం. ఉమ్మడి రాష్ట్ర వినియోగదారుల మండలి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో అందరికీ అందు బాటులో ఉండేలా కిరాయి ఇల్లు వేదికగా, కరీంనగర్ వినియోగదారుల మండలి నిర్వాహక బాధ్యునిగా, వేలాది కేసులను ఆయన పరిష్కరించారు. అన్యాయానికి గురైనవారు తమకు న్యాయం తప్పక జరుగుతుందని నమ్మకంతో, లోక్‌సత్తా ఆఫీసును వెతుక్కుంటూ వచ్చేవారు. వారి సమస్య పరిష్కారం అయ్యే దాకా సలహాలు సూచనలు అందించడమే కాక, వెంట ఉండి సహకరించే వారు. హుజురాబాదులో జన్మించిన 69ఏళ్ళ శ్రీనివాస్...విద్యార్థి జీవితంలోనే ప్రగతిశీల భావాలు కలిగి, ఆనాటి పోరాట, విప్లవ యోధుల సాహచర్యంతో ఎదిగారు. 1970వ దశక ప్రారంభంలో మిత్రులతో కలిసి హుజురాబాద్‌లో సాహితీ సంస్థ స్థాపనకు చొరవ చూపి, మహాకవి శ్రీశ్రీని ఆహ్వానించి, హుజురాబాద్ లో సమావేశాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించారు. కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ పూర్తి చేసి, కరీంనగర్ యూనియన్ బ్యాంక్ లో ఉద్యోగంలో చేరారు. ప్రగతి శీల, భావజాల పరిధిని విస్తృత పరుచుకుని, తన లాంటి భావాలున్న వారితో జత కట్టారు. ఒకనాడు జర్నలిస్టులకు వేదికగా, ఎందరో జర్నలిస్టులను తయారు చేసి, జర్నలిస్టుల తయారీ కర్మాగా రంగా విలసిల్లిన, విజయ కుమార్ సంపాదకత్వంలో వెలువరించిన 'జీవగడ్డ పత్రికలో వారం వారం 'పెన్నుపోటు' పేర కాలమిస్టు గా పని చేశారు. ఆకాలంలో జీవగడ్డలో పని చేసిన అల్లం నారాయణ, ఘంటాచక్రపాణి, ఆనాడు జిల్లాలో విధులు నిర్వర్తించిన సీనియర్ జర్నలిస్టు మిత్రులు దేవులపల్లి అమర్, దామెర్ల సాయిబాబా, ఎస్. కే.జకీర్ తదితరులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు. కరీంనగర్ వినియోగదారుల మండలి స్థాపించి వినియోగ దారుల పరిరక్షణ చట్టం కింద, రశీదో, బిల్లో, ఏ చిన్న ఆధారం తోనైనా సరే, ఫోరం కోర్టుల్లో వేలాది కేసులు వేస్తూ మోస పోయిన వినియోగ దారులకు లక్షలాది రూపాయల నష్ట పరిహారాలు వచ్చేలా కృషి చేశారు. అలాగే సమాచార హక్కు చట్టాన్ని మరొక ఆయుధంగా చేసుకుని సామాన్యు లకు అండగా నిలిచారు. ఈ చట్టం కింద భూ కబ్జాలు, గ్రానైట్ రాళ్ళ సంభకోణాల లాంటివి బహిర్గత పరిచి, ప్రభుత్వానికి కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చారు. లోక్ సత్తా బాధ్యునిగా, జయప్రకాష్ నారాయణను కరీంనగర్ పలు మార్లు రప్పించి, చిత్తశుద్ధితో పని చేశారు. సమాజంలోని అవినీతి అక్రమాలపై అలుపెరుగని, అవిశ్రాం త పోరాటం చేసి, ఆశయ సాధనకు కృషి చేసిన పోరాట యోధుడు, నరెడ్ల చివరికి కరోనా మహమ్మారి తోనూ పోరాటం చేసి, ఓటమి పాలై, పోరాట యోధుని గానే 2021 ఫిబ్రవరి 15న తనువు చాలించారు. ఆయన పోరాటం ఎందరికో స్ఫూర్తి దాయకం అయిందనేది వాస్తవం.

# జీవనశైలి మార్పులతో వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంచుకోలేమా!

కొత్త సంవత్సరాలు వస్తున్నాయి, పోతున్నారు. కోటి ఆశల మూటలు తోడ్కొని వస్తూనే ఉన్నాయి. వ్యక్తిగత, సామాజిక, వృత్తిపరమైన, కుటుంబపరమైన బాధ్యతలతో జీవితం పయనిస్తున్నది. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఇతర రంగాల్లో ముందుకు పోగలుగుతాం. వ్యక్తిగత శారీరక, మానసిక ఆరోగ్యానికి తీసుకోవలసిన నిర్ణయాలను నేడైనా సదృఢ కంపల్పంతో తీసుకుందాం. మన జీవనశైలిని మరింత సానుకూల దిశగా దశల వారీగా మార్చుకుందాం, ఆరోగ్య సౌభాగ్యాలను పెంచుకుందాం. మనం తీసుకోవలసిన లక్ష్యాలు అతి క్లిష్టమైనవి లేదా అతి సులభమైనవిగా ఉండకూడదు. అసాధ్యమైన లక్ష్యాలను ఎంచుకున్నపుడు వైఫల్యాలు వెక్కిరించి మానసిక విశ్వాసం సన్నగిల్లుతుంది. అతి స్వల్ప లక్ష్యాలను ఎంచుకున్నపుడు మన శక్తి సామర్థ్యాలు పూర్తిగా వినియోగపడవు. నేటి అసౌకర్యం రేపు సానుకూల సౌకర్యంగా మారి మన జీవనశైలిని సుసంపన్నం చేయాలి. దినచర్యను నిశితంగా పరిశీలిద్దాం. అవసరమైన స్వల్ప మార్పులను చేసుకుందాం. మన కందర, మానసిక ఆరోగ్యానికి వేకువ జామున నిద్ర లేచే ప్రయత్నం చేద్దాం. ఉదయ భానుడి కిరణాలు సోకుతున్న వేళల్లో సైక్లింగ్, వాకింగ్ లేదా స్విమ్మింగ్, జాగింగ్, యోగా, ప్రాణాయామం, లేదా ధ్యానం చేయడానికి సమయం కేటాయిద్దాం. నిన్నటి కన్న నేడు కుటుంబంతో గడిపి సమయాన్ని పెంచుదాం. మన ఆదాయ వ్యయాలను అధ్యయనం చేసి అనవసర వ్యయాలను తగ్గిస్తూ పొదుపుకు పట్టం కడదాం. ప్రతి రోజు సరైన నిద్రకు తగు సమయాన్ని కేటాయిద్దాం. నిద్ర లేమి సమస్య పలు అనారోగ్యాలకు హేతువు అవుతుందని తెలుసుకుందాం. మన ఎదుగుదలకు ఉపకరించే నూతన అభిరుచులను పెంచుకోవడానికి కొత్త వ్యక్తులతో లేదా సృజనశీల సమూహాలతో సంబంధాలను పెంచుకుందాం. పొగ లేదా మద్యం తాగే అలవాటుగా వారు దానిని నేడైనా తగ్గించడానికి కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు పరుద్దాం. పీచు పదార్థాలు అధికంగా ఉన్న శాకాహారాలను మన మెనూలో చేర్చుదాం. ఏడాదిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షకు చేసుకునే అలవాటును ప్రారంభిద్దాం. మన ఇంటి లేదా కార్యాలయ లేదా విద్యాలయ ప్రాంగణాల్లో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ మొక్కలను దత్తత తీసుకొని వాటి ఆలనాపాలనా చూసుకుంటూ మానసిక సంతోషాన్ని పెంచుకుందాం. మన ఇంటికి లేదా కార్యాలయానికి చేరుకోవడానికి లిఫ్ట్‌కు బదులు మెట్ల మార్గాలను ఎంచుకొని ఆరోగ్యాలను పదిల పరుచుకుందాం. ఏడాదిలో కనీసం రెండు సార్లు సెలవుల్లో కొత్త ప్రదేశాలను దర్శించడానికి ప్రయాణ ప్రణాళికలు అమలు పరుద్దాం. మనం ప్రేమించే వ్యక్తులతో పాటు మనల్ని ప్రేమించే వ్యక్తులతో గడపడానికి కొంత సమయం కేటాయిద్దాం. రోజు దాదాపు 4 లీటర్ల నీటిని తాగడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి కఠిన నిర్ణయాలను నేటి రోజున తీసుకుందాం. అమలు పరచవలసిన నూతన జీవనశైలి మార్పుల గూర్చి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుందాం, మన సంపూర్ణ ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని రుజువు చేద్దాం.

# పర్యావరణకు హాని కలిగించని వస్తువులనే వాడాలి.







**స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**పాలకొల్లు. ఫిబ్రవరి 15. ప్రజా జ్యోతి. ( కొట్టి రామం ).** పర్యావ రణ పరిరక్షణకు పర్యావరణకు హాని కలిగించని వస్తువులనే అందరూ వాడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్వచ్ఛాంధ్ర ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమం లో పాల్గొన్న వారిచే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చెయ్యించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ ను వాడటాన్ని నిర్మూలించాలని, నిషేధించాలని, వాడటం మానాలని అన్నారు. ఇది అందరూ చిత్తశుద్ధితో ఆచరించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. మనిషి సృష్టించిన ప్లాస్టిక్ మనిషినే కబళించే స్థాయికి చేరిందన్నారు. ప్లాస్టిక్ నీళ్లలోను గాలిలోనూ భూమిలోను కలిసిపోయి మనుషులలో చేరుతున్నదన్నారు. ఒక మనిషి లోకి ఒక వారంలో అయిదు మిల్లీ గ్రాముల ప్లాస్టిక్ చేరుతున్నదని ఇలా సంవత్సరానికి 100 గ్రాముల ప్లాస్టిక్ చేరడం జరుగుతుందని ఇది క్యాన్సర్ కారకం అవుతున్నదని వీటి మూలంగా ఎంత మంది క్యాన్సిల్ బారిన పడుతున్నారని అన్నారు ప్లాస్టిక్ వాడకాన్ని సమూలంగా నిర్మూలించాలన్న లక్ష్యంతో గత నెల రోజుల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్లాస్టిక్ కు సంబంధించిన వస్తువులు ఎటువంటివి వాడకుండా స్టీల్ వస్తువులు వాడడం జరుగుతున్నదన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇవి పాటించాలని సూచించామన్నారు. ప్రజలు బజారుకు వెళ్ళేటప్పుడు కూరగాయలు తదితర వస్తువులు కొని తెచ్చుకోవడానికి కాటన్ సంచులనే వాడాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. గత 20 ఏళ్లుగా ఎక్కడ చూసినా ఏ సందర్భానికి సంబందించిన కార్యక్రమానికైనా భారీ ఎత్తున ఫ్లెక్సీలు పెట్టడం జరుగుతున్నదని ఫ్లెక్సీలు పెట్టడానికి బదులుగా కాటన్ క్లాత్ పై పెయింటింగ్తో వ్రాసిన బ్యానర్లను వాడాలనిసూచించారు. స్వచ్ఛాంధ్ర దివాస్ ర్యాలీలో క్లాత్ బ్యానర్లను ఉపయోగించడం చూసిన జిల్లా కలెక్టర్ చింతపర్రు పంచాయతీ సిబ్బంది ని అబినందించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బంది ఇండ్ల వద్ద తడి చెత్త పొడి చెత్త విడి విడి గా సేకరించడాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చింతపర్రులో చెత్త నుండి సంపద తయారు చేసే తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ కంపోస్ట్ ఎరువు తయారీ విధానాన్ని పంచాయతీ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి అరుణ కుమారి తహసీల్దార్ దుర్గా కిషోర్ ఎంపీడీవో నాగళ్ల ఉమామహేశ్వరరావు ఈఓ పి ఆర్ డి మూర్తి బాబు ఆర్ డబ్యూ యస్ ఏ ఇ నాగేశ్వరావు పి ఆర్ టెక్నికల్ కో ఆర్డినేటర్ ఎన్ ఎడ్వర్టు పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ ఆరోగ్య శాఖ విస్తరణాధికారి గుడాల హరిబాబు పంచాయతీ సిబ్బంది ఆరోగ్య శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత









**పర్యావరణ కు హాని కలిగించని వస్తువులనే ఉపయోగించాలి**

**స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె లోకేష్,ఎంపిడిఓ మన్మధ రావు**

**పొందూరు , ఫిబ్రవరి 15,ప్రజా జ్యోతి న్యూస్ :** దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రం గా ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా మొక్కలు నాటడం ,పరిసరాల పరిశుభ్రత,ఇంటింటి చెత్త సేకరణ ,తడి చెత్త,పొడి చెత్త పై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కె లోకేష్,ఎంపిడిఓ మన్మధ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ,ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని ,నిత్య జీవితంలో వాడే ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ వంటి ప్రమాకరమైన వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని , పర్యావరణానికి హాని కలిగించే వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించే దిశగా కృషి చేయాలన్నారు.అనంతరం శ్రీకాకుళం జిల్లా ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్,పొందూరు సచివాలయం 1 మహిళా పోలీస్ మడ్డి లావణ్య ఈ కార్యక్రమంలో భాగంగా సేవా సొసైటీ తరుపున పర్యావరణ పరిరక్షణకు మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , ఎ.ఎం.సి సెక్రటరీ పేకల శ్రీనివాస రావు ,సచివాలయం మహిళా పోలీసులు,సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాత్రి దేవస్థానంకు వీఆర్వో కృష్ణ కళ్యాణి దంపతులు 4 లక్ష రూపాయలు విరాళం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కసాపురం శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో తలారి కృష్ణ కళ్యాణి దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి విశ్వక్సేన గణపతి స్వామి వారికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఉన్న విశ్వక్సేన మహా గణపతి స్వామి సన్నిధికి 4.00.000 లక్షలు రూపాయలు విలవగల విగ్రహము రాతి ఉప ఆలయంతో సహా గుంటకల్ విఆర్ఓ తలారి కృష్ణ కళ్యాణి దంపతులు ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త అయిన తలారి పరశు రాముడు శకుంతలమ్మ దంపతులకు అందజేయడం జరిగినది అనంతరం విఆర్ఓ కృష్ణ మాట్లాడుతూ నేను ఆలయం నిర్మాణంలోని విశ్వక్సేన గణపతి స్వామి వారి విగ్రహంతో పాటు ఉప ఆలయ ఇవ్వాలని అనుకోవడం జరిగినది అందులో భాగంగా ఈరోజు నేను 4.00.000 లక్షల రూపాయలు మా అన్న తలారి పరశు రాముడు రాముడు శకుంతలమ్మ వదినమ్మ వారు ఎంతో డబ్బు వెచ్చించి కోట్లు ఖర్చుపెట్టి ఎంత పెద్ద రాతి దేవస్థానం నిర్మించి నిర్మాణంలోనే అన్నదానం చెయ్యడం మహా అద్భుతంగా ప్రతిరోజు నిత్య కళ్యాణం పచ్చ తోరణం వలె పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక సంవత్సరం లో ఎంతో పేరు ఉన్న పుణ్యక్షేత్రాల్లో ఒకటై నిలుస్తున్న దేవస్థానం ఈరోజు భక్తుల రావటం హోమాలు కళ్యాణాలు వ్రతాలు ప్రతి నిత్యం జరుగుతుండడం ఆలయం కు వచ్చిన ప్రతి భక్తులకి వారి కోరికను ఫలించినాయి తెలుపుతూ ఉండడం ఒక విశేషం ఇలాంటి క్షేత్రంలో మాకు ఈ చిన్న అవకాశం రావడం ఉడతా భక్తితో ఈ చిన్న సేవ చేసుకోవడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం అన్నారు అనంతరం తలారి పరుశురాముడు మాట్లాడుతూ చాలా సంతోషం ఈరోజు వీఆర్వో కృష్ణ కళ్యాణి దంపతులు మా తమ్ముడు మరదలు దేవస్థానముకు వచ్చి స్వామి అమ్మవారి దర్శించి 4.00.000 లక్షల రూపాయలు విశ్వక్సేన గణపతి ఆలయమునకు విరాళాలను గా ఇవ్వడం జరిగినది వారికి ఆలయ కమిటీ తరఫున వారికి స్వామిఅమ్మవార్ల కృపా కటాక్షాలు ఉంటాయని కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆలయమునకు అన్నదానానికి విరాళాలు రూపంలో అందించిన స్వామి అమ్మవారి సేవకు ముందు వచ్చిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఇది అందరి దేవస్థానం అందరూ భాగస్వాములు కావాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో అర్చకులు నందకిషోర్ రాకేష్ చెన్నకేశవ స్వాములు మురళి ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ మండల ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంతకల్ పట్టణంలో సిఐలు బి. మనోహర్ ఏపీ మస్తాన్ ఆధ్వర్యంలో గుంతకల్ పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పై లు అవగాహన కార్యక్రమం చేపట్టారు సైబర్ నేరాలు పట్ల ప్రజల ప్రముత్తంగా ఉండాలని ఈజీ మనీ ఆశ చూపి సైబర్ నేరగాల్లో అకౌంట్లో ఉన్న డబ్బుల్ని మోసాలతో సహా చేస్తారని ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీలు మైక్ ద్వారా ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై కొండయ్య పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## దివ్యాంగుల సంక్షేమం కోసమే సర్వే

**– జూనియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న**



**పొందూరు , ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి న్యూస్ :** దివ్యాంగుల సంక్షేమం కోసం హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో 0 నుండి 19 సంవత్సరాల లోపు గల దివ్యాంగులైన పిల్లలను గుర్తించే సర్వేను పక్కాగా నిర్వహించాలని జూనియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న ఆదేశించారు. పొందూరు మండల కేంద్రంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో ఆశావర్కర్లు , అంగన్వాడీ లు ,సచివాలయం మహిళా పోలీసులతో ఆమె సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో భావి భారత పౌరులు ప్రతీ ఒక్కరూ ఎటువంటి లోపాలతో ఉండకూడ సంపూర్ణ ఆరోగ్యవంతులు గా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆ దిశగా హైకోర్టు ఆదేశాల మేరకు ప్రతీ ఒక్క గ్రామంలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి దివ్యాంగులైన పిల్లలను , బాల్య వివాహాలకు గురైన వారిని గుర్తించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలకు ఎక్కువగా గురవుతున్నారని ,బాల్యవివాహాల ను అరికట్టాల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్నారు. దివ్యాంగు లైన పిల్లలను గుర్తించి ,వారి సమాచారాన్ని పూర్తిగా తెలుసుకోవడం ద్వారా వారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 20 వ తేదీ సర్వే పూర్తి చేసి రిపోర్ట్ ను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు , ఎ.ఎన్.ఎం.లు , ఎం.ఎల్.హెచ్.పి ,సచివాలయం మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదు

**వీధుల్లో విస్తృతంగా అవగాహన నిర్వహించిన ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎంలు**



**పొందూరు , ఫిబ్రవరి 15,ప్రజా జ్యోతి న్యూస్:** బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని పొందూరు పంచాయతీ లో మహిళా పోలీస్ మడ్డి లావణ్య, ఆశా వర్కర్లు , ఎ.ఎన్.ఎం లు , విస్తృతంగా వీధులలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగు దొడ్లను వాడాలని , బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వలన కలిగే నష్టాలను వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల అపరిశుభ్రత కారణంగా అనేక వ్యాధుల బారిన పడే అవకాశముందన్నారు. ఈ మేరకు పెద్ద చెరువు నుండి కాటి చెరువు వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు ప్రదేశాన్ని పరిసర నివాసికులు మలవిసర్జన చేయడంతో రోడ్డు నిర్మాణానికి ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ మేరకు శ్రీ సైన వీధిలో నివాసం ఉంటున్న వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. రోడ్డు నిర్మాణానికి ఆటంకం కలిగించవద్దని , వ్యక్తిగత మరుగు దొడ్లను వినియోగించాలని సూచించారు.

## కసాపురం దేవస్థానంలో వెండి రథోత్సవం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురంలో శనివారం సందర్భంగా వెండి రథోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు , భక్తులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ అభ్యర్ధి దిడ్ల వీర రాఘవులులకు మొదటి ప్రాధాన్యంత ఓటుతో గెలిపించాలి.

**పోదూరు /ఆచంట, ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి న్యూస్ :** నిస్వార్ధ ప్రజా సేవకుడు నిబద్ధతగల నాయకుడు పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్ధి దిడ్ల వీర రాఘవలను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరుతూ శనివారం ఆచంట మండలం కరుగోరుమిల్లి , వేమవరం గ్రామాల్లో ప్రజా సంఘాల డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి తిరిగి ఓటర్లను అభ్యర్ధించారు. అనంతరం జరిగిన ప్రసార కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ వి ఎన్ శర్మ మాట్లాడుతూ మేధావుల సభకు మేధావులను పంపించడం ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గ్రాడ్యుయేట్, ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యనుపరిష్కరించడమే కాకుండా ఉద్యోగులకు, కార్మికులకు,రైతులకు అన్ని విధాలా అండగా ఉంటూ ఎక్కడ సమస్య ఉన్నా అక్కడే నేనున్నానంటూ ఉద్యమాలకు ఊతమిస్తూ పోరాడే వ్యక్తి దిడ్ల వీర రాఘవలనుగెలిపించుకు నేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. పట్టభద్రుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మాత్రమే నిరంతరం కృషి చేస్తూ ఉంటారని అన్నారు. ఇప్పటికే గెలుపొందిన ఎమ్మెల్సీల ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఈ విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మేరకు దిడ్ల వీర




రాఘవులకు పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, సిఐటియు నాయకులు బండి రంగారావు, తోటపల్లి సత్యనారాయణ, కొండేటి సత్యనారాయణ, గుత్తుల రంగారావు సిర్రా విఘ్నేశ్వరుడు, ఏకేవి సత్యనారాయణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోలేము

**ఎదురు తిరిగి నిలబడదాం.. సాకే హరి**

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులపై ఎదురు తిరిగి పోరాడాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ ముందున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దళితులపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు,హత్యలను ఖండిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. దేశంలో ఎన్డీఏ ఆంధ్ర రాష్ట్రంలో కూటమి పాలనల్లో ఎస్సీ,ఎస్టీలపై విచ్చలవిడిగా దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. తమిళనాడు శివగంగా జిల్లాలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న దళిత అయ్య స్వామి బుల్లెట్ బండిలో కాలేజీకి వెళుతున్నాడని అగ్రకుల దురంకారంతో చేతులు నరకడం తెలంగాణ సూర్యాపేటలో మాల బంటిని కులాంతర వివాహం చేసుకున్నాడని అతి కిరాతకంగా చంపడం దారుణమన్నారు. కర్నూల్లో దళిత గుండమ్మపై ఏకంగా ట్రాక్టర్ మీదకు ఎక్కించి తొక్కి చంపారని కర్ణాటక కోలార్ లో దళితవాడ తగలబెట్టి బీభత్సం సృష్టించారు.ఉత్తరప్రదేశ్ లో దళిత యువతిపై గ్యాంగ్ రేప్ చేసి చంపి కాలవలో పడేశారని రాజస్థాన్ లో నీటి కుండ ముట్టకున్నందుకు పసి బాలుడిని కొట్టి చంపడం దుర్మార్గమన్నారు.మహారాష్ట్ర, బీహార్,ఒరిస్సా లల్లో భౌతిక దాడులు మహిళలపై అత్యాచార వేధింపులకు లెక్క లేకుండా పోతుందని ఆవేదన చెందారు. అధికారంలోకి



ఎవరు వచ్చినా ఎస్సీ,ఎస్టీలను లక్ష్యంగా చేసుకొని దాడులు దౌర్జన్యాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు.ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కవచమైన అట్రాసిటీ చట్టాన్ని మనవాద కుట్రలు చేస్తూ నీరుగార్చేలా చేయడం సిగ్గుచేటన్నారు.దళిత గిరిజనులను దాడులు దౌర్జన్యాలు బారిన పడకుండా రక్షించుకోవాలంటే మహాత్మ జ్యోతిరావు పూలే,బాబాసాహెబ్ చైతన్యపర్చాలన్నారు. కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు. ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు.జేఏసీ నాయకులు రామకృష్ణ పసులురు కుమార్.వెంకటేశు .నారాయణస్వామి.లక్ష్మన్న.సాయి.గోపాల్.బాల నారాయణ.ఆదినారాయణ. సురేషు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టిన అడిషనల్ ఎస్పీ

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఫిబ్రవరి 14న శుక్రవారం రాత్రి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు బాపట్ల పట్టణంలోని మున్నావారిపాలెంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీ పీ విఠలేశ్వర్ పాల్గొన్నారు ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి ఆ ప్రాంతంలో నివాసముండే చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారాన్ని ప్రజల నుండి సేకరించారు స్థానికంగా ఉన్న ప్రజల యొక్క సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి రోడ్డు భద్రతా నియమాల గురించి హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అడిషనల్ ఎస్పీ తెలిపారు స్థానికంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించిన సమాచారం తెలపాలని సూచించారు అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు ఇటీవల





జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే ఎక్కువ శాతం మృత్యువాత పడుతున్నారని చెప్పారు దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు హెల్మెట్ ధరిస్తే తల మెద భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు పల్లె నిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పాల్గొన్నారు

## శ్రీ మద్ది స్వామికి పంచామృతాభిషేకం..

**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద దాతలచే నిర్మించబడుతున్న వసతి గదులు (డోనార్స్ స్కీమ్)కు హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త మహేందర్ శ్రీమతి లత దంపతులు 10 లక్షలు విరాళంగా అందజేసినట్లు దేవస్థానం ఈవో ఆర్ వి చందన తెలిపారు. శ్రీస్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.



## అర్ధ రాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- ఆమదాలవలస, పోలీసు స్టేషన్ సందర్శన
- డయల్ 100,112 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి
- అప్రమత్తంగా గస్తీ విధులు నిర్వర్తించాలి
- జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర



**ఆమదాలవలస , ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి న్యూస్ :** శుక్రవారం అర్ధరాత్రి ఒంటి,రెండు గంటల సమయాన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆముదాలవలస, పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పి స్టేషన్లో రాత్రి పహారా (సెంట్రి) సిబ్బంది వివరాలు,ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో కేటాయించిన బీట్లు సిబ్బంది వివరాలు, వారు తిరిగే బీట్ పాయింట్లు ఆరా తీశారు. బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు అప్రమత్తంగా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. సెంట్రీ కానిస్టేబుల్ అప్రమత్తంగా ఉంటూ జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి వచ్చే డయల్ 100,112 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలన్నారు.ఆయా పరిధిలో గల బీట్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ సంబంధిత ఫిర్యాదితో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితులు ఉన్న చోటకు చేరుకుని సమస్య పరిష్కారానికి నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు.రాత్రి వేళలో ఆపదతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులు తో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టే దిశగా విధులు నిర్వర్తించి, ప్రతి విషయాన్ని అధికారులకు తెలియజేయాలన్నారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని,వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీట్ సిబ్బంది విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి సూచించారు.

## ప్రారంభమైన శివదీక్షలు

- శివ మాలను ధరించిన శివభక్తులు





**ఆమదాలవలస , ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ గేదలవానిపేట జంక్షన్ వద్ద వెలిసియున్న శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం నాడు బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులు శివ మాలను ధరించారు. సుమారుగా 50 మంది వరకు మాలధారణ చేసి చేసి శివదీక్షను చేపట్టారు. జగబంధు స్వామి, రావుల రావణయ్య స్వామి, ఓమరవెల్లి జగ్గు నాయుడు స్వామి, సనపల్లె రాజు స్వా,మి దుడ్డు గోవిందరావు స్వామి,రమేష్ స్వామి, రామారావు స్వా,మి నాగరాజు స్వామి ,పొట్నూరు ధనుంజయ స్వామి ,మురపాక గణేష్ స్వామి, పెంటయ్య స్వామి తో పాటు తదితరులు శివమాలను ధరించారు. ఈ సందర్భంగా గురుస్వామి దుర్గా శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ ప్రతీ ఏటా మహాశివరాత్రి ముందు మాలధారణ చేసి ,శివరాత్రి రోజున లింగోద్భవ సమయంలో మాల విరమణ చేయడం జరుగుతుందన్నారు. శివ మాలను ధరించడం ద్వారా అరిష్టాలు తొలగి ,సిరి సంపదలు ,ఆయురారోగ్యాలు కలుగుతాయని తెలిపారు.

## నాటు సారా అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ప్రొహిబిషన్ - ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణారావు.



**పాతపట్నం ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండలం కొరసవాడ గ్రామ నివాసి అయిన బొమ్మాళి నీలయ్య అలియాస్ కాయ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన 4 నాటు సారాయి పేకట్లు ఒక్కొక్కటి 200 మిల్లీ లీటర్ల పరిమాణము కలిగినవి రవాణా చేస్తూ పాతపట్నం గ్రామం నందున్న నీలమణి దుర్గ అమ్మవారి గుడికి సమీపము లో పట్టుబడగా అతనిని అరెస్ట్ చేసి జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, పాతపట్నం వారి ముందు హాజరు పరచగా 27.02.2025 వరకు రిమాండ్ ఇచ్చారని సదరు ముద్దాయిని జుడీషియల్ కస్టడీ నిమిత్తం పాతపట్నం సబ్ జైల్ కి తరలించదమైనది పాతపట్నం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడులలో కొరసవాడ గ్రామ సర్పంచ్ జక్కర ఉమా,సిబ్బంది దాలినాయుడు,వాసుదేవరావు పాల్గొన్నారని ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి.ఐ.తెలియజేశారు.ఈ సందర్భముగా కృష్ణారావు మాట్లాడుతూ పాతపట్నం స్టేషన్ పరిధి లో నాటుసారా పై దాడులు చేయుచున్నామని, ఎవరైనా నాటుసారా తో దొరికితే వారిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారిని తహశీల్దార్ ముందు హాజరు పరిచి రెండు లక్షల రూపాయాలకి బైండ్ ఓవర్ చేస్తామని ఈ విధముగా నాటు సారా రహిత గ్రామాలను నెలకొల్పుతామని తెలియజేశారు. ప్రతీ ఒక్కరు టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి ఫోన్ చేసి నేరస్తుల వివరాలు తెలియ జేయాలని, వారి వివరాలు గోప్యముగా ఉంచుతామని తెలియజేశారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు





గెలుపొందిన విజేతలను అభినందించిన కలెక్టర్

**బాపట్ల ఫిబ్రవరి 15 బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల ముగింపు సందర్భంగా రోడ్డు భద్రత నిబంధనలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అభినందించారు స్థానిక బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో శనివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు సర్టికేట్స్ తో పాటు మెమెంటోలను అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు యుక్త వయస్సులో నిబంధనలను తెలియచెయ్యడం వలన అవి వారి మెదడుపై బలంగా ప్రభావం చూపుతాయని భవిష్యత్తులో వారు ప్రమాదాల భారిన పడకుండా కాపాడటంతో పాటుగా వారు మిగిలిన వారిని కూడా చైతన్యవంతులను చేయగలుగుతారని పేర్కొన్నారు పిల్లలకు అర్హత కలిగిన వయస్సు వచ్చి డ్రైవింగ్ లైసెన్స్ పొందేవరకు వాహనాలు నడిపేందుకు అనుమతిని ఇవ్వవద్దని తల్లితండ్రులను ఈ సందర్భంగా ఆయన కోరారు డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి కె పరంధామ రెడ్డి మాట్లాడుతూ తాము నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో పి శ్రీవల్లి 8 వ తరగతి మొదటి బహుమతి జె షణ్ముఖ ప్రియ 9 వ తరగతి రెండవ బహుమతి టి సన్నిధి 6 వ తరగతి మూడవ బహుమతి మరియు ఎన్ మాధురి 7 వ తరగతి పి వర్షిక 5 వ తరగతి లు కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు తెలిపారు కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ ప్రసన్న కుమారి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పి అంకమ్మరావు రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఎ నరేంద్ర కుమార్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు జి హేమలత మరియు రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దొంగ నోట్ల చలామణి చేసే ఐదుగురు ముఠా సభ్యులు అరెస్ట్..

**1,06,58,000 రూపాయల నకిలీ కరెన్సీ స్వాధీనం..**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** దొంగ నోట్ల చలామణి చేసే ముఠా ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి కోటి ఆరు లక్షల 58 వేల రూపాయల నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ తెలిపారు. శనివారం అయిన మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. బిక్కవోలు గ్రామానికి చెందిన

పల్లి రాంబాబు అని వ్యక్తి వద్దకు హరిబాబు అనే వ్యక్తి తన వ్యాన్ పాడైపోయిందని రిపేర్ చేసి ఇవ్వాల్సిందిగా కోరుతూ 2000 రూపాయలు ముందుగా ఇచ్చాడు. ఈ సొమ్ముతో సామాన్లు కొనేందుకు వెళ్ళగా అవి నకిలీ నోట్లన్నీ తేలడంతో బిక్కవోలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు కేసు దర్యాప్తు చేసి హరిబాబు, కేదారేశ్వర పరిపూర్ణ శ్రీనివాస్, ఏడుకొండలు, మధు, మణికుమార్ లను అదుపులోకి తీసుకున్నారు. దొంగ నోట్ల కేసు పై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ నిరంతర పర్యవేక్షణలో ఈస్ట్ జోన్ డి.ఎస్పి పి. విద్య ఆధ్వర్యంలో అనపర్తి సి.ఐ. మరియు అనపర్తి, బిక్కవోలు, రంగంపేట పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందుతుల జాడ తెలుసుకున్నారు. దర్యాప్తులో భాగంగా ఈనెల 7వ తేదీన పై కేసులోనలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి మూడు లక్షల78 వేల రూపాయల విలువైన 756 నకిలీ 500 రూపాయల నోట స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు

ఈ కేసులో అసలు సూత్రధారి మణికుమార్ ను గుంటూరు లో శనివారం అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి కోటి, రెండు లక్షల 80 వేల రూపాయలు విలువైన 39,700 నకిలీ 500, 200 మరియు 100 రూపాయల నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే నిందితుడు వద్ద నుంచి కంప్యూటర్, సిపియు,లామినేటర్, పెన్ డ్రైవ్లు, స్కానర్లు మరియు ఎస్బిఐ పేపర్ షీలను స్వాధీన చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. 5 గురు నిందితుల వద్ద నుంచి 1,06,58,000 రూపాయల నకిలీ నోట్లు, 9650 రూపాయల అసలు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును చేదించి నిందితులను అరెస్టు చేసినందుకు అనపర్తి సీఐ వి ఎల్ వి కే సుమంత్, బిక్కవోలు పోలీస్ స్టేషన్ ఎస్సై వి రవిచంద్ర కుమార్, అనపర్తి ఎస్సై వి. శ్రీను, రంగంపేట పోలీస్ ఎస్సై టి. క్రిష్ణ సాయి, సిబ్బంది సత్య ప్రసాద్, రఘు, వీరబాబు, తిరుమల యాదవ్, త్రిమూర్తులు, శివ, రవి కుమార్, వర ప్రసాద్, లను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.



# మైక్రో అబ్జర్వర్స్‌కు శిక్షణ..

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎన్నికల విధులను నిర్వహించే సూక్ష్మ పరిశీలకులు నేరుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, సాధారణ పరిశీలకులకు జవాబుదారీతనం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి స్పష్టం చేశారు.శనివారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్స్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం నియమించిన పరిశీలకులు మూడు నాలుగు జిల్లాలలో చెందిన ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని చోట్ల తిరిగి పర్యవేక్షణ సాధ్యం కాదని, వారి తరపున మైక్రో అబ్జర్వర్లు విధులను నిర్వహిస్తూ ఎక్కడైనా కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు జరిగినా, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఉల్లంఘించిన సంబంధించిన సమాచారాన్ని సీల్డ్ కవర్లో పెట్టి సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకెళ్లి గురుతరమైన బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు.ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల పై మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమం లో భాగంగా అందచేసిన మెటీరియల్స్ క్షుణ్ణంగా పునః చ్చరన చేసుకోవాలని తెలిపారు. ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల ను విజయవంతం పూర్తి చెయ్యడం లో మైక్రో అబ్జర్వర్స్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో రాజమండ్రి ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ , కే ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు వి , త్రినాథ్ కుమార్, ఎం ఎస్ రేఖ, జే ఏ రాము, కే రాజ్, ఎన్ శ్రీనివాస్, కే రమేష్ నాయుడు, ఎలక్షన్ సూపరింటెండెంట్ ఎన్ లావణ్య, డి టి బి కృష్ణ శాస్త్రి, మైక్రో అబ్జర్వర్స్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## కొయ్యా కుటుంబంతో ఎన్నో ఏళ్ల అనుబంధం

మాజీ మంత్రి వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం

**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** తొండంగి మండలం ఏవి నగరం గ్రామానికి చెందిన కొయ్యా గంగారావు కుటుంబంతో ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందని మాజీ మంత్రి వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం అన్నారు. శనివారం ఏవి నగరంలో కొయ్యా గంగారావు కుమారులు మురళీ కుమార్తె వివాహ ది శుభకార్యానికి హాజరై మురళి కుమార్తె ను ఆశీర్వదించారు. ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ రాజకీయంగా కొన్ని దశాబ్దాల కాలం నుండి ఎంతో అనుబంధం ఉందని వారి చూపించే ప్రేమ ఆప్యాయతలు మర్చిపోలేనివని ఇప్పటికీ వారి కుమారులు మురళి, శ్రీనుతో అనుబంధం నేటికీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతు స్వామి,నరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రూ. 80 వేలు తో సైకిల్ షెడ్ నిర్మాణం చేసిన పూర్వ విద్యార్థులు.



**పోడూరు /పెనుగొండ, ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి న్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలంలోని దేవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 లో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థులచే పాఠశాలలో సైకిల్ షెడ్ నిర్మించారు. షెడ్ ను శనివారం ప్రారంభించినారు. దీనికిసుమారు ఎనభై వేలు రూపాయిలు పైగా ఖర్చు అయినట్లు వారు తెలియజేశారు.దీనికి సహకరించినపూర్వవిద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేష్ ధన్యవాదాలు తెలియచేసారు.దీనిలో పూర్వవిద్యార్థులైన మామిడిశెట్టివి.వి.యన్.సత్యనారాయణ, కె.డి.వి.ప్రసాద్, బద్దా రమేష్,కంబాల రాంబాబు, నేలపాటి రాజేష్ మొదలైన వారితో పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతరసిబ్బంది, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## కొట్నీ వారి వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించిన సిరిపురం.



**పాతపట్నం ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండలం గంగువాడ గ్రామం కోట్ని తేజేశ్వరరావు ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె వివాహ వేడుకలో హిరమండలం కృష్ణవేణి కల్యాణ మండపం లో బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొని అక్షింతలు వేసి నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించడం జరిగిందిబి

## రేపటి తరం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ :** రేపటితరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపు నిచ్చారు శనివారం బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగల్ రావు తోటలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టణాల్లో పల్లెల్లో ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రైవేటు సంస్థలలో రైల్వే స్టేషన్ ల్లో ఆర్టీసీ బస్టాండ్ లో శుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారన్నారు ప్రతిరోజు గృహాలలో పరిశ్రమల్లో హాస్పటల్లో వచ్చే వ్యర్థ పదార్థాల ను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని చెప్పారు మున్సిపాలిటీల్లో పల్లెల్లో ప్రజలు వ్యర్థ పదార్థాలను సేకరించ డానికి మూడు రకాల డస్ట్ బిన్లనుగృహాలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ప్లాస్టిక్ వస్తువులు వాడకం మానవజాతికి మన మనుగడకు పెను ప్రమాదంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు 32 వార్డు చంగల్ రాయుడు తోటలో చెత్త నుండి సేకరించిన ఎరువు ద్వారా పూల మొక్కలు పండ్లతోటలను సాగుచేస్తున్న పుష్ప అనే మహిళ గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు పుష్ప అనే మహిళను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పీ గ్లోరియా బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు

## పులివెందుల లో పాగా సాధ్యమేనా

**కడప :** కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలన్నట్లుగా..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మీదే ఫోకస్ పెట్టిందట టీడీపీ. గతేడాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమలో యాక్టివిటీ బాగా పెంచింది సైకిల్ పార్టీ. ఓవైపు టీడీపీ, మరోవైపు జనసేన..జగన్ కంచుకోటను బద్దలు కొట్టాలని ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు జగన్ సొంత ఇలాఖగా చెప్పుకునే పులివెందులలో టీడీపీ ఆపరేషన్ ఊపందుకుందిరాయలసీమ నాలుగు జిల్లాల పరిస్థితి ఎలా ఉన్నా..పులివెందుల రాజకీయం మాత్రం నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. వార్ వన్ సైడే అన్నట్లుగా..పులివెందుల నియోజకవర్గంలో ఏ ఎన్నిక జరిగినా అప్పుడు కాంగ్రెస్కు..తర్వాత వైసీపీకి అనుకూలంగా ఫలితాలు వస్తున్నాయి.

# తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది..





**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..**

**అనకాపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తల్లి జన్మనిస్తే, హెల్మెట్ పునర్జన్మనిస్తుందని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. హెల్మెట్ ధారణ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అనకాపల్లి పట్టణంలో శనివారం బైకు ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా నెల రోజుల నుండీ రోడ్డు ప్రమాదాల కట్టడిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు,గత నెల 16 వ తేదీ నుండీ ఈనెల 15 వరకు జిల్లాలో పోలీసు, ఆర్టీఏ, రెవెన్యూ యంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రోడ్డు భద్రత మాసోస్తవాలలో భాగంగా రోడ్డు సేఫ్టీపై వివిధ రూపాలలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో సుమారు 94 కిలో మీటర్ల వరకు జాతీయ, 368 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు ఉన్నాయని, ఇదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయన్నారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 313 మంది చనిపోయారని, 734 మంది గాయాలపాలయ్యారు అన్నారు. ఇందులో 36 శాతం ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలు ఉండగా, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారే అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురై అర్ధాంతరంగా చనిపోవడం, క్షతగాత్రులుగా మిగలడం జరిగిందని ఎస్పీ ఆవేదన చెందారు. ఈనేపథ్యంలో నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. హెల్మెట్ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా ఉంటుందన్నారు.దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హితవు పలికారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హెచ్చరించారు.ఈ సందర్భంగా సీ.ఎం.ఆర్ షాపింగ్ మాల్, సాగర్ సిమెంట్ వారి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా 75 స్టాపర్ బోర్డులను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు.

అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులకు హోండా షోరూం కంపెనీ వారి సి.ఎస్.ఆర్ నిధుల నుండి 30 హెల్మెట్లు జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి పట్టణంలో హెల్మెట్ ర్యాలీ జరిగింది. సి.ఐలు, ఎస్సైలు, ఆర్టిఏ అధికారులు మరియు సిబ్బంది హెల్మెట్లు ధరించి రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా డీఎస్పీ ఆఫీస్ కు చేరుకున్నారు.

కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఆర్టీవో జి.మనోహర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణమూర్తి, ఎం.వెంకట నారాయణ, టీ.వీ.విజయ్ కుమార్, జి.అశోక్ కుమార్, ఏ.స్వామి నాయుడు, ఎస్సైలు శేఖరం, సత్యనారాయణ, ఈశ్వరరావు, సంతోష్ కుమార్, రవికుమార్, వెంకటేశ్వరరావు, అర్జునరావు ఇతర ఆర్టిఏ అధికారులు, అనకాపల్లి టౌన్ మరియు ట్రాఫిక్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం..



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మూలం– వనరులు నేపథ్యంలో " స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర " కార్యక్రమాన్ని మూడో శనివారం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. శాంతమణి పేర్కొన్నారు. వైటీసీ ఆవరణలో శనివారం " స్వచ్ఛంద్ర – క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి , జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఫుడ్ సేఫ్టీ అధికారి, మార్కఫెడ్, అగ్ని మాపక, జిల్లా పరిశ్రమల అధికారి కార్యాలయాల అధికారులు సిబ్బంది క్లీన్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాంతమణి మాట్లాడుతూ, చెత్త నుంచి సంపద సృష్టించే విధానంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. పొడి చెత్త, తడి చెత్త నుంచి సంపద తయారీ చేసే విధానంలో ప్రజలను భాగస్వాములను చేస్తామని, ఇందుకు సంబంధించి తడి పొడి చెత్త లను సేకరించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. నేరుగా ప్రజల నుంచి సేకరించిన వాటిని సంపద తయారీ కేంద్రాలకు తరలించి, సంపద సృష్టించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇందుకు అధికారులను, సిబ్బంది సమన్వయంతో పని చేస్తామని ప్రతిజ్ఞ చేసామన్నారు.

మనం మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా మనం నివసించే ప్రాంతాల్లో, కార్యాలయాల్లో ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని ఒక స్ఫూర్తిని కలిగించేలా కొనసాగిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సిహెచ్ శ్రీనివాస్ , జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఏ దుర్గేష్ , జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఏ. నాగ మహేశ్వర రావు , ఫుడ్ సేఫ్టీ అధికారి రుక్కయ్య , మార్కఫెడ్ డి ప్రతాప్ అగ్ని మాపక, జిల్లా పరిశ్రమల తదితర శాఖల అధికారులు సిబ్బంది, ధవళేశ్వరం పంచాయతీ సిబ్బంది, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించండి

**ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ధర్మవరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజశేఖరం ను గెలిపించి కూటమి ప్రభుత్వం సత్తా చూపించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా నోచుకోని రహదారులకు మరమ్మతులు చేపట్టామని కొన్ని రహదారులకు శాశ్వతంగా పరిష్కారం చేసే విధంగా రహదారుల నిర్మాణానికి నిధులు తీసుకువచ్చి రహదారి నిర్మాణానికి కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అమరాధి వెంకట్రావు, బొల్లు కొండబాబు, దాట్ల అప్పన్న బాబు, దాసం శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి..





**జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్..**

**కలిదిండి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ..**

**ఏలూరు, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీస్ స్టేషన్కు వచ్చే బాధ్యతల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ విజ్ఞప్తి చేశారు. బాధితులు పట్ల రిసెప్షన్లో ఉన్న మహిళా సిబ్బంది వారి సమస్యలను సామరస్య పూర్వకంగా విని వెంటనే ఎస్సై కు వివరించి చర్యలు తీసుకునేలా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ శనివారం కలిదిండి పోలీసు స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ లలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని సూచించి, పోలీస్ స్టేషన్ ప్రాంగణం లో మొక్క ను నాటారు. స్టేషన్ రిసెప్షన్ కౌంటర్ ను పరిశీలన చేసి రిసెప్షన్ సెంటర్ లో నిర్వహిస్తున్న రికార్డులను,రసీదు లను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రిసెప్షన్ లో ఉన్న మహిళా కానిస్టేబుల్ లతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుని వారి సమస్యను సామరస్య పూర్వకంగా తెలుసుకుని వెంటనే ఎస్సై కి తెలియ చేసి సమస్యలపై చర్యలు తీసుకునే లా చేయాలని హితవు పలికారు. కేస్ ప్రాపర్టీ లను, రిపోర్టు అయినా గ్రేవ, నాన్ గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు లను పరిశీలన చేసి, పెండింగ్ లో ఉన్న కేసులపై కలిదిండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర రావు ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులలో దర్యాప్తు ను త్వరితగతిన పూర్తి చేయాలనీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో ప్రాపర్టీ భద్రపరిచే రూమును పరిశీలన చేసి క్రమ పద్ధతిలో ప్రాపర్టీని భద్రపరిచిన విషయంపై సిబ్బందిని అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు,ఇతర ప్రాధాన్యతఅంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ముందస్తు చర్యలు తీసుకొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అలాగే చెడు నడత కలిగిన వ్యక్తులు , రౌడీషీటర్ ల కదలికల పట్ల నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కలిదిండి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్కూల్ లలో అభయ మహిళా రక్షక దళ సభ్యులు లతో గస్తీ ఏర్పాటు చేసి విద్యార్థిని ల పట్ల ఆకతాయిలు వేధింపులు పాల్పడకుండగా అలాగే ప్రజలు సైబర్ నేరగాళ్లు వలలో పడకుండా సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 112, 1930,1098 వాట్స్ అప్ నెంబర్ 9550351100 ల ఉపయోగాలను గురించి అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. రానున్న మహా శివరాత్రి పండుగ నేపథ్యంలో కలిదిండిలో ఉన్న శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో జరిగే ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లను గురించి ముందస్తు ప్రణాళికను ఏర్పాటు చేసుకొని సీసీ కెమెరాలు,డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, కైకలూరు రూరల్ సిఐ వి.రవి కుమార్,కలిదిండి ఎస్ఐ వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## ప్రత్తిపాడులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** 15 ఫిబ్రవరి 2025 తేదీన ప్రత్తిపాడు మండలం మహిళా సమాఖ్య కార్యాలయం నందు శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుట కొరకు అవగాహన కల్పించి కార్యాలయ పరిసరాలు లోని పిచ్చి మొక్కలు తుప్పలు శుభ్రపరచడమైనది అలాగే కార్యాలయం లోపల దస్త్రాలు కూడా శుభ్ర పరచడం జరిగింది అలాగే కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది .ఈ కార్యక్రమం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం వై. వెంకట్ సిసి వై శ్రీను సిసి ఎన్ నూక రత్నం ఎమ్మెస్ ఏ నాగేశ్వరరావు మండల సమాఖ్య ఈసీ సభ్యులు అలాగే వివో ఏలు హాజరవ్వడం జరిగింది

# బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదు

**– వీధుల్లో విస్తృతంగా అవగాహన నిర్వహించిన ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎంలు**





**గజ్జనపూడి , ఫిబ్రవరి 15,ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని గజ్జనపూడి పంచాయతీ లో మహిళా పోలీస్ ఆశా వర్కర్లు , ఎ.ఎన్.ఎం లు , విస్తృతంగా వీధులలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగు దొడ్లను వాడాలని , బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వలన కలిగే నష్టాలను వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల అపరిశుభ్రత కారణంగా అనేక వ్యాధుల బారిన పడే అవకాశముందన్నారు. ఈ మేరకు పెద్ద చెరువు నుండి కాటి చెరువు వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు ప్రదేశాన్ని పరిసర నివాసికులు మలవిసర్జన చేయడంతో రోడ్డు నిర్మాణానికి ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ మేరకు శ్రీ సైన వీధిలో నివాసం ఉంటున్న వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. రోడ్డు నిర్మాణానికి ఆటంకం కలిగించవద్దని , వ్యక్తిగత మరుగు దొడ్లను వినియోగించాలని సూచించారు.

## నిశ్చితార్థ వేడుకలలో ముదునూరి



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ :** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన జువ్వల శ్రీను కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరును ఆశీర్వదించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సా ర్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు ఎంపీటీసీ 1 జువ్వల బాబులు కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ దొడ్డిపట్ల కృష్ణ జువ్వల దొరబాబు సిద్ధ అప్పలరాజు కోలా సూరిబాబు దాడి పుత్రయ్య దెందుకూరి హరిరాజు గళ్ళ నాగరాజు నల్ల వెంకటేష్ దెందుకూరి విజయ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం బాల బాలికల చట్టాల పట్ల అవగాహన సదస్సు

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం మహిళా చట్టాలు, హక్కులు,బాల బాలికల రక్షణ,సైబర్ నేరాలపై అప్రమత్తత పట్ల ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం మాట్లాడుతూ మహిళల చట్టాలను విద్యార్థినిలకు వివరించారు.ఎవరైనా ఆకతాయిలు మహిళలు,చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అటువంటి విధంగా ఎవరైనా మీతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ముఖ్యంగా గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై మహిళా పోలీస్ సిబ్బంది ద్వారా వివరించారు.డిజిటల్ అరెస్టులకు అనేవి లేవని అటువంటి విధంగా ఎవరైనా మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తే మోసపోవద్దని అవగాహన కల్పించారు.విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు,వచ్చేటప్పుడు రోడ్డుకి ప్రక్కగుండా నడుస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు.

అదే విధంగా ప్రేమ పేరుతో వంచన చేసే నయవంచకుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.అటువంటి వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించి,లవ్ ట్రాప్ జోలికి పోకుండా శ్రద్ధగా చదువుకోవాలన్నారు.తోటి విద్యార్థులను పట్ల ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మహిళా పోలీసులు,పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు..



# రహదారి భద్రత - అందరి బాధ్యత

**బద్వేలు :** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఇది అందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో నేడు శ్రీ రాచపూడి నాగభూషణం కళాశాల ,బద్వేల్లో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఇదే సరైన మార్గమని ఆయన విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాల లోపు వయసు గల ఎవరు డ్రైవింగ్ చేయరాదని చెప్పారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి అన్నారు. అత్యధిక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని , కుటుంబంలో ఒకరి మరణం అందరినీ బాధిస్తుందని అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఇది చట్టరీత్యా నేరమని బద్వేల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజగోపాల్ విద్యార్థులకు తెలిపారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది టు వీలర్ పైన వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆయన కోరారు. రోడ్డు భద్రత పైన అందరికీ అవగాహన ఉండాలని అందుకే ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచపూడి నాగభూషణం కళాశాల పరిపాలన అధికారి రాచపూడి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మన ఊరు, మన ఇల్లు, మన వీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం అందరిలో ఉండాలి

**ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందచేయాలి**

**పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా**

**పత్తికొండ :** అందరి భాగస్వామ్యంతో మన పత్తికొండ మండలం దూదెకొండ గ్రామం శుభ్రమైన గ్రామంగా తయారు చేసుకుందాం అని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా పేర్కొన్నారు..శనివారం పత్తికొండ మండల కేంద్రంలో దూదేకుల గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముజ్జు రెహ్మాన్, ఎంపీటీసీ రంగన్న, పాల్గొన్నారు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ ని ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు.అనంతరం స్కూల్ కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి నెల ఒక్కొక్క థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం చేయబడుతున్నామని చెత్తను బయట పడేయకుండా ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత డస్ట్బిన్ లలో వేసి పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా ప్రజలను కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపద సృష్టిస్తారన్నారు.. ఈ విధంగా చేయడం ద్వారా మన ద్వారా ఏర్పడిన చెత్తను మనమే సంపద లాగా సృష్టించడం జరుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, పాల్గొనడం జరిగింది



# స్వచ్ఛభారత్ సేవక్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశ్వర్లు.**

**తుగ్గలి :** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దృఢ సంకల్పంతో ముందుకు తీసుకువెళుతున్న స్వచ్ఛభారత్ సేవక్ కార్యక్రమంలో దేశంలోని ప్రతి పౌరుడు భాగస్వామ్యులు కావాలని బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశ్వర్లు తెలియజేశారు.శనివారం రోజున మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నందు గ్రామ సర్పంచ్ చౌడప్ప అధ్యక్షతన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పునః ప్రారంభించారు.అనంతరం గ్రామ ప్రజలు మరియు అధికారులు,ప్రజా ప్రతినిధులు స్వచ్ఛభారత్ సేవక్ ప్రతిజ్ఞను నిర్వహించారు.అనంతరం ప్రభుత్వం ప్రజల కొరకు అందజేసిన చెత్త సేకరణ బుట్టాలను వారు ప్రజలకు అందజేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండి తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని గాంధీ జయంతి నాటికి పరిశుభ్ర భారతావనిని సాధించే విధంగా ప్రజలు భాగస్వామ్యులు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ వడ్డె వీరేంద్ర,నాగప్ప, నరేష్,కోదండ రాముడు,మనోహర్, సురేంద్ర,చిన్న హుస్సేన్,గ్రామ పారిశుద్ధ కార్మికులు రాజశేఖర్,మద్దిలేటి, శామ్యూల్,సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండల పరిధిలోని గల అన్ని గ్రామ పంచాయతీల యందు గ్రామ సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చెత్త సేకరణ బుట్టాలను పంపిణీ చేశారు.



# ఎర్రబెల్లి దయాకర్ రావు చిలక జ్యోస్యం చెపుతున్నాడు

**ప్రభుత్వ విప్..అది శ్రీనివాస్**

**హైదరాబాద్ :** ఎమ్మెల్యే గా ఓడిపోయిన తర్వాత ఎర్రబెల్లి దయాకర్ రావు చిలక జ్యోతిష్యం చెపుతున్నాడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఎర్రబెల్లి కి అంతగా జ్యోతిష్యం తెలిస్తే ఫాంహౌస్ లో పడుకున్న కేసీఆర్ ఎప్పుడు లేస్తాడో చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ కేసు లో కేటీఆర్ ఎప్పుడు జైలు కు పోతాడో చెప్పాలి. నలభై ఏళ్ల రాజకీయాల్లో ఉండి చిన్న అమ్మాయి చేతిలో చిత్తు గా ఓడిపోయినా సిగ్గు రాలేదా ? బీఆర్ ఎస్ లో ఉన్న ఎర్రబెల్లి కి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తున్నాయి.. మా ఎమ్మెల్యేలు గురించి ఎర్రబెల్లి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఇప్పటికే మీ వాళ్లు10 మంది పోయారు. మిగిలిన వారినైనా కాపాడుకో. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ను ఓర్వలేకనే ఎర్రబెల్లి విమర్శలని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ ఒకే సారి చేసిన ప్రభుత్వం మాది. మా ప్రభుత్వం స్థిరంగా ఉంది. అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. బండి సంజయ్ కేంద్ర మంత్రి హోదాలో ఉండి రాహుల్ గాంధీ పైన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. మోదీ కులం పైన సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడా చులకన గా మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బండి సంజయ్ వక్రీకరించి మాట్లాడుతున్నాడని ఆరోపించారు.

## సొంత ఖర్చులతో కరెంటు కష్టాల విముక్తి కల్పిస్తున్న రామ్ కుమార్



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం ఆదర్శ భవన నిర్మాణ కార్మికుల ను శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి.రామ్ కుమార్ కలవడం జరిగింది. వారు పది సంవత్సరాల నుండి కరెంట్ కనెక్సన్ లేక ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయాన్ని యువమోర్చా అధ్యక్షులు నాగు రామ్ కుమార్ దృష్టికి తీసుకొని వెళితే వారి స్వ%శీ%త నిధులతో నేను కరెంట్ వేయిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నీలి.సురేష్ యువ మోర్చా అధ్యక్షుడు గరికి.నాగు మండల ప్రధాన కార్యదర్శి కర్రేడ్ల.ఏసుబాబు పూర్వ అధ్యక్షులు కూరాకుల.రాజా సీనియర్ నాయకులు. బండారు సూరిబాబు అడపా శివప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆదేశాలతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రతిపాడు నియోజకవర్గము శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఎమ్మెల్సీ బూత్ కన్వీనర్లు మంతిన వెంకటరమణ, జువ్విన తిరుపతిరావు ల ఆధ్వర్యంలో స్థానిక ఎన్డీఏ శ్రేణులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో భాగంగా గ్రామంలో కరపత్రాలు పంచుతూ, గ్రాడ్యుయేట్ ఓటర్లను ఓట్ల అభ్యర్థించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బూత్ కన్నా, ఉత్తర కంచి సర్పంచ్, జిల్లా టిడిపి ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మంతిన వెంకటరమణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నుండి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరము కీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుచున్నామన్నారు కార్యక్రమంలో బొల్లు కొండబాబు, అప్పన బాబు, కృష్ణ బాబు, యర్రాబత్తుల గోవింద నాయుడు , బొల్లు చిన్నోడు మరియు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ప్రముఖ ఆలయాల నిర్మాణం చేసిన గణేషన్ కు బాపట్ల ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం వర్క్ ఆర్డర్ అందించిన ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పట్టణం లోని శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయ జీర్ణోద్ధరణ పనులలో భాగంగా గర్భాలయ నిర్మాణానికి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా పలు దేవాలయాల నిర్మాణం చేసిన నటరాజం గణేషన్ కివర్క్ అగ్రిమెంట్ మరియు అడ్వాన్స్ రూ,12,00116 అందజేశారు గణేషన్ ఇంతకుముందు విజయవాడ దుర్గ గుడి శివాలయం వెంకటపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం మరియు ఇతర ప్రముఖ దేవాలయాలు నిర్మాణం చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులు అర్చకులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కాగిత సుధీర్ బాబు తండ్రి ఆదరణ కూడికలో కోన రఘుపతి



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పట్టణ వైసిపి అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు తండ్రి ఆదరణ కూడిక మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొన్నారు అనంతరం సుధీర్ బాబు తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్లు ఏడుకొండలు లీల శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ చిన్న పోతుల హరి గవిని కృష్ణమూర్తి, జోగి రాజా సాగర్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు

# అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

వంటగదిలో సులభంగా లభించే అల్లంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో తెలుసా..? అల్లం ఆహారం రుచిని, వాసనను పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఒక వరం అని చెప్పవచ్చు. రోజూ అల్లం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ఒక చిన్న అల్లం ముక్కను నమిలి తినవచ్చు. ఇది కుదరకపోతే ఉదయం ఖాళీ కడుపుతో అల్లం వేసి మరిగించిన నీటిని తాగవచ్చు. ఇది మీ శరీరానికి ఊహించని అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఆ వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఇందులో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో అల్లం తింటే కడుపులో యాసిడ్ ఉత్పత్తి పెరుగుతుంది. అల్లం తింటే ఆహారం సులభంగా జీర్ణమయ్యి మలబద్ధకం సమస్య తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును కరిగించడానికి అల్లం సహాయపడుతుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవక్రియ వేగవంతమవుతుంది. ఇది బరువు తగ్గడాన్ని సులభతరం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా అల్లం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది గుండెపోటు, పక్షవాతానికి కారణమయ్యే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. డయాబెటిక్ రోగులకు కూడా అల్లం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అల్లం శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలు, టాక్సిన్‌లను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది ఉదయం ఖాళీ కడుపుతో తాగడానికి ఉత్తమమైన డిటాక్స్ పానీయంగా ఉంటుంది. అల్లంలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఉదయం ఖాళీ



కడుపుతో అల్లం తింటే వ్యాధులతో పోరాడటానికి శరీరం బలంగా మారుతుంది. అల్లం చర్మానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది చర్మాన్ని మెరిసేలా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అల్లంలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షిస్తాయి. అల్లం జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది జుట్టును బలమైనదిగా, ఒత్తుగా ఉంచడంలో సహాయపడుతుంది. అల్లంలోని పోషకాలు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

# ప్లాస్టిక్ కంటైనర్లలో తింటున్నారా..

రెస్టారెంట్ నుంచి ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారా.. అయితే మీ ఆరోగ్యాన్ని మీరే చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. మీరు చేసే ఈ చిన్న పొరపాటే ప్రాణాంతక గుండె జబ్బులకు దారితీస్తోంది. నానాటికీ పెరుగుతున్న గుండెపోటు మరణాలు గుబులు పుట్టిస్తున్న సమయంలో తాజా పరిశోధన ఆందోళన కలిగిస్తోంది. ప్లాస్టిక్ వాడకం మానవ శరీరానికి ఎంత హానికరమో చెప్తూ ఓ వైపు సైంటిస్టులు గగ్గోలు పెడుతున్నా వీటి వినియోగం మాత్రం తగ్గడం లేదు. ప్లాస్టిక్ టీ కప్పులు, సంచులు, డబ్బాలు, జార్లు, టిఫిన్ బాక్సులు.. ఇలా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వినియోగమే. ఏ హెూటల్ నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టుకున్నా వేడి వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ కంటైనర్లలోనే పంపిస్తున్నారు. వీటిని వన్ టైం యూజ్ అని తెలిసినా కొందరు కడిగి మళ్లీ మళ్లీ వాడుతుంటారు. ఈ ఫుడ్ కంటైనర్లపై తాజా అధ్యయనాలు గుండె పగిలే వార్తను చెప్తున్నాయి. గుండెకు చేటు.. ప్లాస్టిక్ టేక్ అవుట్ కంటైనర్లలో తినడం వల్ల కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ రిస్క్ అధికంగా ఉంటోందని వారు వెల్లడించారు. అంతే కాదు ఇది మీ గట్ బయోమ్ లో మార్పులను చేసి ఆ జీర్ణ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తుందట. పరిశోధకులు చెప్తున్న వివరాల ప్రకారం.. ఆహార పాత్రల నుంచి వచ్చే మైక్రో ప్లాస్టిక్ లు మన ఆహారంలో లీక్ అయి చివరకు మన ప్రేగుల్లోకి ప్రవేశిస్తాయి. ఇది ప్రేగులోని సున్నితమైన పైపొరను డ్యామేజ్ చేస్తుంది. ఫలితంగా హానికరమైన కణాలు రక్తంలోకి ప్రవేశిస్తాయి. రక్తప్రసరణ దెబ్బతినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తీవ్ర స్థాయిలో పెరుగుతుందని నిపుణులు చెప్తున్నారు. ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారు వీటి వినియోగాన్ని పూర్తిగా ఆపేయకుంటే మరింత ప్రమాదంగా మారొచ్చు. రీసెర్చ్ లో ఏం తేలింది.. పరిశోధకులు ఈ రీసెర్చ్ కోసం రెండు పద్ధతులను ఉపయోగించారు చైనాలో మొదట 3 వేల మందికి పైగా ప్లాస్టిక్ టేక్ అవుట్ కంటైనర్లలో ఎక్కువగా ఆహారం తినే అలవాటు ఉన్న వారికి ఎంపిక చేసుకున్నారు. వారిలో



గుండె ఆరోగ్యం, పనితీరు మొదలైన విషయాలను పరిశీలించారు. తర్వాతి పద్ధతిలో ఎలుకలను నీటిలో ప్లాస్టిక్ రసాయనాలు కలిపిన రసాయనాలను తాగించారు. ఈ పరిశోధనలో ప్లాస్టిక్ రక్తంలో అధిక మొత్తంలో కలవడంతో గుండె ఆగిపోయే ప్రమాదం ముడిపడి ఉందని గుర్తించారు. గాజు లేదా స్టెయిన్ లెస్ స్టీల్ కంటైనర్లను ఆహారం తినేందుకు ఎంచుకోవాలి.

# నాన్ స్టిక్ పాత్రల్లో వండుతున్నారా?

నూనె వాడకం తగ్గుతుందనో.. వంట సులువవుతుందనో చాలా మంది నాన్ స్టిక్ పాత్రలు వాడుతుంటారు. వీటి వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి మీకు ఇప్పటికే ఒక అవగాహన వచ్చే ఉంటుంది. కానీ, తాజాగా వీటి వాడకంపై నిపుణులు చెప్తున్న విషయాలు వింటే ఇప్పుడే వాటిని పక్కన పెట్టేస్తారు. ఇప్పటికే ఐసీఎంఆర్ వంటి సంస్థలు వీటి వాడకంపై హెచ్చరికలు జారీ చేశారు. నాన్ స్టిక్ పాత్రల్లో వాడే పదార్థాన్ని టెఫ్లాన్ అంటారు. ఇది కార్బన్, ఫ్లోరిన్ పరమాణువులతో చేస్తారు. ఇందులో సింథటిక్ రసాయనాలు వాడుతారు. అందుకే నాన్ స్టిక్ పాన్ ల మీద ఏ చిన్న గీత పడినా అది టెఫ్లాన్ ను కరిగించి అందులోనుంచి విషవాయువులను విడుదల చేస్తుంది. ఈ హానికర కెమికల్స్ మనం తినే ఆహారంలో కలుస్తాయి. కనీసం ఒక్క గీత నుంచి 9 వేల మైక్రో ప్లాస్టిక్ రేణువులు విడుదల చేస్తుందట. ఈ లెక్కన మనం వాడే పాత్రల్లో వందల గీతలు ఉంటాయి. వీటి నుంచి లక్షల స్థాయిలో మైక్రో ప్లాస్టిక్స్ విడుదలై మన శరీరంలో కలిసిపోయుంటాయి. ఇది మన ఆరోగ్యాన్ని తీవ్ర స్థాయిలో దెబ్బతీస్తుందని నిపుణులు చెప్తున్నారు. 170 సెల్సియస్ డిగ్రీల కన్నా ఈ పాత్రలను వేడి చేసినప్పుడు వాటి నుంచి విడుదలయ్యే అణువులు శ్వాసకోశ వ్యాధులను



కలిగిస్తాయని ఐసీఎంఆర్ తెలిపింది. అంతేకాదు ఇవి థైరాయిడ్, క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా కలుగజేస్తుందట. గీతలు పడకపోయినా వీటిని వాడకపోవడమే మంచిదట. ఈ పాత్రల ఆకారంలో ఏమాత్రం తేడా గమనించినా వాటిని పక్కన పెట్టేయాలని సూచిస్తున్నారు. వీటి కారణంగా వివిధ రకాల క్యాన్సర్లతో పాటు కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటును కూడా కలిగిస్తుందట. నాన్?స్టిక్ పాత్రలను ఉపయోగించడం వల్ల క్యాన్సర్, సంతానోత్పత్తి, శరీర నొప్పులు, హార్మోన్లలో అసమతుల్యత, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వెల్లడించింది. నాన్ స్టిక్ పాత్రలకు బదులుగా పాత పద్దతిలో వాడే పాత్రలను ఉపయోగించుకోవచ్చు. పూర్వం మట్టిపాత్రల్లో వండేవారు. అది ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. అయితే వీటిని మెయింటైన్ చేయడం అన్ని వేళలా సాధ్యం కాదు కాబట్టి అడుగు మందంగా ఉండే స్టెయిన్ లెస్ స్టీలును వాడుకోవచ్చు. మంటను సిమ్ లో పెట్టి వంట చేయడం వల్ల అడుగు మాడే సమస్య దాదాపు తగ్గుతుంది. రసాయనిక పూతలు లేని పాత్రలను కూడా వంట కోసం ఉపయోగించవచ్చు.

# బొద్దింక పాలల్లో అంత మ్యాటర్ ఉందా?

మనం ఆవు పాలు, గేదె పాలు, గొర్రె పాలు, గాడిద పాలు గురించి విన్నాం.. కానీ మీరు ఎప్పుడైనా బొద్దింక పాలు గురించి విన్నారా? ఇది ఒక అధ్యయనం ప్రకారం ఆవు, గేదె పాలలో ఉండే పోషకాల కంటే మూడు రెట్లు ఎక్కువ పోషకాలు వీటి పాలల్లో ఉంటాయట. పాలులాగా బయటకు వచ్చే ఈ స్ఫటికం ప్రోటీన్‌తో నిండి ఉంటుంది. ఇందులో అన్ని ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఆవు, గేదె పాల కంటే బొద్దింక పాలలో మూడు రెట్లు ఎక్కువ పోషకాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. బొద్దింకలు పాలు లాంటి స్ఫటికాకార ప్రోటీన్‌ను ఉత్పత్తి చేస్తాయని, ఇందులో ఆవులు, గేదెల కంటే మూడు రెట్లు ఎక్కువ పోషకాలు ఉంటాయని చెబుతున్నారు. పాలులాగా బయటకు వచ్చే ఈ స్ఫటికం ప్రోటీన్‌తో నిండి ఉంటుంది. ఇందులో అన్ని ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు కూడా ఉంటాయట. 100 గ్రాముల బొద్దింక పాలు తీసుకుంటే, మీకు దాని నుండి 232 కేలరీల శక్తి లభిస్తుంది. అయితే 100 గ్రాముల ఆవు పాల నుంచి 66 కేలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. బొద్దింక పాలలో 45 శాతం ప్రోటీన్, 25 శాతం కార్బోహైడ్రేట్లు, 16 నుంచి 22 శాతం కొవ్వు, 5 శాతం అమైనో ఆమ్లాలు ఉన్నాయని పరిశోధనల్లో తేలింది. ఈ విషయాన్ని ఫ్రీ ప్రెస్ జర్నల్ నివేదించింది. ఇందులో ఒలేయిక్ ఆమ్లం, లినోలెయిక్ ఆమ్లం, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు, షార్ట్-చైన్, మీడియం-చైన్ కొవ్వు ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇది ప్రోటీన్ మూలం. అంటే ఇందులో మొత్తం 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఈ రోజుల్లో, చాలా మంది పాలు తాగడం లేదు. కానీ బొద్దింక పాలు మంచి ఎంపిక అని అంటున్నారు నిపుణులు. దీనికి కారణం, లాక్టోస్‌ను జీర్ణం చేసే లాక్టేజ్ ఎంజైమ్ ప్రపంచ జనాభాలో 65 శాతం మందిలో లోపంగా ఉండటమే. అందుకే పాలు జీర్ణం కావు. బొద్దింక పాలు అలా కాదు. ఇందులో లాక్టోస్ ఉండదు. దీని కారణంగా, ఈ పాలు తాగడం వల్ల ఉబ్బరం, అజీర్ణం, వికారం, విరేచనాలు వంటి సమస్యలు రావు. అయితే, బొద్దింకలు చాలా కేలరీలను కలిగి ఉంటాయి. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. అయితే బొద్దింకల నుండి పాలు తీయడం అంత సులభం కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది ఒక సంక్లిష్టమైన ప్రక్రియ. బొద్దింకల ప్రేగులలో పాలు లాంటి పదార్థం ఉత్పత్తి అవుతుంది. దీనికోసం బొద్దింకలను చంపాలి. 100 గ్రాముల పాలు తీయడానికి దాదాపు 1000 ఆడ బొద్దింకలను చంపాలి. అయితే, నేటి సైన్స్ అభివృద్ధి చెందడంతో సమీప భవిష్యత్తులో బొద్దింక పాలే ప్రధాన పాలుగా ఉపయోగించినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు.



# ప్రాణాలు తీస్తున్న బ్లడ్ ప్రెజర్..



భారతదేశంలో అధిక రక్తపోటు సమస్య వేగంగా పెరుగుతోంది. అధిక రక్తపోటును హైపర్‌టెన్షన్ అని కూడా అంటారు. ఈ వ్యాధిని నియంత్రించడానికి, ఆహారం విషయంలో శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. అధిక రక్తపోటులో ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? అధిక రక్తపోటు అనేది శరీరంలోని నరాలను ప్రభావితం చేసే వ్యాధి. దీనినే హైపర్‌టెన్షన్ అంటారు. అధిక రక్తపోటు కారణంగా గుండె రక్తాన్ని పంప్ చేయడానికి ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. దీని ఫలితంగా గుండె జబ్బులు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అధిక రక్తపోటులో కొలుస్తారు. సాధారణంగా, మీ రీడింగ్ 130/80 మిల్లీమీటర్ల పాదరసం లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మీకు అధిక రక్తపోటు ఉంటుంది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. దీర్ఘకాలిక అధిక రక్తపోటు శరీరంలోని అనేక అవయవాలను దెబ్బతీస్తుంది. అధిక రక్తపోటు ఉన్న రోగులకు ఈ వ్యాధిని నియంత్రించడానికి మందులు ఇస్తారు.. కానీ మీరు మీ ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉంటే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. దీని గురించి నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం.. బాలాజీ యాక్షన్ మెడికల్ ఇన్స్టిట్యూట్‌లోని ఎండోక్రినాలజీ, ఒబేసిటీ మెడిసిన్ విభాగం డాక్టర్ సాకేత్ కాంత్ మాట్లాడుతూ.. అధిక బిపి రోగులకు ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహార ప్రణాళిక అవసరమని చెప్పారు. ఈ ఆహార ప్రణాళిక రక్తపోటును నియంత్రిస్తుంది. అటువంటి పరిస్థితిలో, మనం వారి ఆహార ప్రణాళిక గురించి మాట్లాడుకుంటే, ఉదయం అల్పాహారంలో ఓట్స్ లేదా గంజి, పండ్లు, గింజలు తినండి, తక్కువ కొవ్వు ఉన్న పాలు లేదా పెరుగు కూడా తీసుకోండి. అధిక రక్తపోటు ఉన్న రోగులు మధ్యాహ్న భోజనంలో కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. తృణధాన్యాల బ్రెడ్ తినండి. తక్కువ కొవ్వు ప్రోటీన్లు తీసుకోండి. అధిక రక్తపోటు ఉన్న రోగులు మాంసం, పాల ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, అధిక చక్కెర ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇది కాకుండా, మీరు మీ వైద్యుడిని సంప్రదించి మీ డైట్ ప్లాన్ గురించి చర్చించవచ్చు.. కానీ సమయానికి డైట్ ప్లాన్ పాటించాలి.. దాని గురించి నిర్లక్ష్యంగా ఉంటే.. ఒక్కోసారి తీవ్రంగా మారి.. ఆరోగ్యం మరింత క్షీణించే అవకాశం ఉంది. అధిక రక్తపోటును నియంత్రించడానికి, ఆహారంతో పాటు వ్యాయామం కూడా అవసరం.

## కొబ్బరి నీళ్లు తాగితే జరిగే అద్భుతాలు

కొబ్బరి నీళ్లలో శరీరానికి కావలసినన్ని పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నీళ్లలో ఉండే కొన్ని మూలకాలు జీర్ణక్రియను ఆరోగ్యంగా చేసి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. అయితే, ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగితే ఏమవుతుందో ఎప్పుడైనా



ఆలోచించరా..? ఇలా పరగడుపునే కొబ్బరినీళ్లు తాగడం వల్ల శరీరంలో ఎలాంటి మార్పులు కలుగుతాయో ఇక్కడ తెలుసుకుందాం. కొబ్బరి నీళ్లలో శరీరానికి కావలసినన్ని పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నీళ్లలో ఉండే కొన్ని మూలకాలు జీర్ణక్రియను ఆరోగ్యంగా చేసి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం హైడ్రేషన్‌గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో నీటి కొరతను కూడా తీరుస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ప్రతిరోజు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అమాంతంగా పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఎల్లప్పుడూ సీజనల్ వ్యాధులతో బాధపడేవారు క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్లు తాగటం వల్ల ప్రయోజనం ఉంటుంది. ప్రతిరోజు ఉదయాన్నే కొబ్బరి నీళ్లు తాగడం వల్ల గుండె సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే కొన్ని గుణాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించేందుకు కీలక పాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా గుండెను శక్తివంతంగా చేసేందుకు సహాయపడతాయి. కొబ్బరి నీటిలో ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. వీటి కారణంగా శరీరం ఫ్రెష్‌గా ఉంటుంది. ఇన్ ఫెక్షన్‌లతో బాధ పడుతున్న వారు ఈ నీల్లు తాగడం మంచిది. అలాగే బీపీ, షుగర్, గుండె జబ్బులు కంట్రోల్‌లో ఉంటాయి. పెరుగుతున్న బరువు తగ్గడానికి, మీరు రోజూ కొబ్బరి నీళ్లు తాగాలి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీరు రోజూ కొబ్బరి నీళ్లు తాగాలి. చర్మాన్ని ప్రకాశవంతంగా, మెరిసేలా చేయడానికి కొబ్బరి నీళ్లు కూడా ఉపయోగపడతాయి. మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి మీరు కొబ్బరి నీళ్లు తాగాలి.

## బిజినెస్

### పొదుపు చేయలేకపోతున్నారా?




మీ ఆదాయం నుంచి మీ అవసరాల కోసం ఎంత ఖర్చు చేయాలనుకుంటున్నారో ముందుగానే ప్లాన్ చేసుకోవడమే బడ్జెట్ అంటే. మీకు ఎన్ని మార్గాల నుంచి ఆదాయం వస్తుందో ముందో ఓ అంచనా వేసుకోండి. దాన్ని బట్టి మీ సేవింగ్స్ నుంచి ఎంత పక్కన పెట్టాలనుకుంటున్నారో ముందు ఫిక్స్ అవ్వండి. కొందరు రోజంతా కష్టపడి పనిచేస్తారు. వచ్చిన జీతాన్ని అపురూపంగా చూసుకుంటారు. పట్టుమని పదిరోజులు గడిచేలోపే ఉన్న డబ్బంతా ఖర్చైపోతుంది. దీంతో చేసిన కష్టమంతా దుబారా అవుతుందనే దిగులు ఓ వైపు.. రేపటి కోసం అసలేం పొదుపు చేయలేకపోతున్నాం.. అపరాధ భావన లోలోపలే తినేస్తుంటుంది. భవిష్యత్తులో వచ్చే ఆకస్మిక అవసరాల కోసం ఎంతో కొంత పొదుపు చేసే అలవాటు లేకపోతే కష్టాలు తప్పవని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవేవీ లేకుండా మీ బడ్జెట్ ను ప్లాన్ చేసుకోవడం ఎలాగో తెలుసుకోండి. మీరు ఎక్కువగా దేని కోసం ఖర్చు చేయాల్సి వస్తుందో ముందు గమనించుకోండి. అప్పుడే మీ చేతిలో డబ్బు నిలుస్తుంది. అనవసర ఖర్చులను గుర్తించి మళ్లీ వాటి జోలికి వెళ్లకుండా మిమ్మల్ని మీరు నియంత్రించుకోగలగాలి. సంపాదన మొత్తం షాపింగ్ కు వెళ్లొచ్చేసరికి ఐస్ క్యూబ్ లా కరిగిపోతుంటుంది. అందుకే ముఖ్యమైన, అవసరమైన వస్తువులేంటో బయటకు వెళ్లేముందే స్పష్టంగా అనుకోవాలి. ఆఫర్లు, కూపన్లు చూసి వాటిని ఉపయోగించుకోండి. ముఖ్యంగా షాపింగ్ చేసేటప్పుడు క్యాష్ ను క్యారీ చేసేలా చూసుకోండి. మీకు గనుకు టైమ్, చేయగలిగే ఆసక్తి ఉంటే రెండో ఇన్ కం గురించి ప్రయత్నించండి. దీంతో మీ పైపై ఖర్చులన్నీ క్లియర్ చేసుకోవచ్చు. అయితే అది మీ వ్యక్తిగత జీవితానికి ఇబ్బంది లేని విధంగా సెట్ చేసుకోండి. లేదంటే అదనపు పనిభారం వల్ల వచ్చే సమస్యలతో మరింత ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే మీ సామర్థ్యాలపై మీకో ఐడియా ఉండటం మంచిది.

### ఆర్బీఐ కీలక నిర్ణయం




బ్యాంకింగ్ రంగంలో సైబర్ మోసాలను అరికట్టేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు ఆర్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. టెక్నాలజీ పెరిగేకొద్ది రకరకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆర్థికపరమైన మోసాలను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక సేవల కోసం డిజిటలైజేషన్ మరింత వేగవంతమైంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టెక్నాలజీని మరింత అభివృద్ధి అవుతోంది. అయితే టెక్నాలజీ పెరిగే కొద్ది సైబర్ మోసాలు కూడా అంతే జరుగుతున్నాయి. ఎంతో మంది డిజిటల్ మోసాలకు గురవుతున్నారు. అయితే ఈ బ్యాంకింగ్ రంగంలో సైబర్ మోసాలను అరికట్టేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు ఆర్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేకమైన ఝఅని.ఱఅ డొమైన్‌ను ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ భద్రతను మెరుగుపరచడం, ఫిషింగ్ దాడులను తగ్గించడం, డిజిటల్ బ్యాంకింగ్, చెల్లింపు వ్యవస్థలను మరింత బలోపేతం చేయనుంది. ఆర్థిక మోసాలను అరికట్టడానికి భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేక ఝఅని.ఱఅ ఇంటర్నెట్ డొమైన్‌ను ప్రారంభించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల ప్రకటించారు. భారతీయ బ్యాంకుల కోసం రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక ఇంటర్నెట్ డొమైన్ దీఝఅని.ఱఅను అమలు చేయబోతోంది. ఈ విధానం ఏప్రిల్ 2025 నుండి అమలులోకి వస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# గ్యాలక్సీ ఎంపవర్డ్‌ను ప్రారంభించిన శామ్‌సంగ్

శామ్‌సంగ్ భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, విద్యా రంగంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు నిర్వాహకులను శక్తివంతం చేయడం ద్వారా భారతదేశంలో విద్యను మార్చడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమం "గెలాక్సీ ఎంపవర్డ్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది. లెజెండరీ షూటర్ మరియు 2008 ఒలింపిక్ బంగారు పతక విజేత అభినవ్ బింద్రా సమక్షంలో ప్రారంభించిన ఈ చొరవ, ఆవిష్కరణ-ఆధారిత సంస్కృతిని పెంపొందించడం మరియు బోధనా పద్ధతుల్లో సాంకేతికతను ఏకీకృతం చేయడం ద్వారా విద్యలో సృజనాత్మకతను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరావృతమయ్యే ఆన్-గ్రౌండ్ మరియు ఆన్‌లైన్ లెర్నింగ్ ఈవెంట్ల ద్వారా, ఇది రేపటి తరగతి గదులకు ఉపాధ్యాయులను సన్నద్ధం చేస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచ నాయకుడిగా, విద్యావేత్తలు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఆధునిక బోధనా పద్ధతులను స్వీకరించడంలో సహాయపడే భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న తరగతి గదులను సృష్టించడం ద్వారా విద్య యొక్క భవిష్యత్తును రూపొందించడానికి శామ్‌సంగ్ కట్టుబడి ఉంది. "గ్యాలక్సీ ఎంపవర్డ్" విద్యావేత్తలకు ప్రయోజనం చేకూర్చడమే




కాకుండా విద్యా ఆవిష్కరణలలో నాయకులు కావడానికి పాఠశాలలకు మద్దతు ఇస్తుంది. బోధనా పద్ధతులను మెరుగుపరచడం ద్వారా మరియు సాంకేతిక-ఆధారిత అభ్యాస వాతావరణాలను సృష్టించడం ద్వారా, పాఠశాలలు తమను తాము తల్లిదండ్రులకు ఇష్టపడే సంస్థలుగా స్థాపించుకోవచ్చు, వారి ప్రతిష్టను పెంచుకోవచ్చు మరియు సమాజంలో గుర్తింపు పొందవచ్చు. అదనంగా, "గ్యాలక్సీ ఎంపవర్డ్" కార్యక్రమం ఉపాధ్యాయులు మరియు పాఠశాలలకు పూర్తిగా ఉచితం, ఆర్థిక అడ్డంకులు లేకుండా విద్యా పురోగతి కోసం విలువైన వనరులను పొందేలా చేస్తుంది. "గ్యాలక్సీ ఎంపవర్డ్"తో, మేము ఉపాధ్యాయులకు విద్యార్థుల నిబద్ధతను పెంచడానికి మరియు శాశ్వత విద్యా ప్రభావాన్ని సృష్టించడానికి సాధనాలను అందిస్తాము. ఉపాధ్యాయ అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టడం ద్వారా, శామ్సంగ్ విద్యావేత్తలకు వారి తరగతి గది ప్రభావాన్ని పెంచడానికి అధికారం ఇస్తుంది. విద్యా వ్యవస్థకు వెన్నెముకగా ఉంటుంది. ఈ చొరవ మెరుగైన రేపటి కోసం ఆవిష్కరణ చేయాలనే మా దృష్టికి అనుగుణంగా ఉంటుంది. విద్య ఆవిష్కరణలో ముందంజలో ఉందని మరియు ప్రతి విద్యావేత్త విజయవంతం కావడానికి వనరులు ఉన్నాయని నిర్ధారిస్తుంది." అని రాజు పుల్లన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, %వీశ% బిజినెస్, శామ్‌సంగ్ ఇండియా అన్నారు.

# బీఎస్ఎన్ఎల్‌కు మంచి రోజులు

నెట్‌వర్క్ విస్తరణ, ఖర్చు ఆప్టిమైజేషన్, కస్టమర్-కేంద్రీకృత సేవా మెరుగుదలలపై దృష్టి సారించిన ప్రయత్నాలే ఈ విజయానికి కారణమని బీఎస్ఎన్ఎల్ పేర్కొంది. బీఎస్ఎన్ఎల్ సానుకూల వృద్ధిలో ఒక మైలురాయిని జరుపుకుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికి కంపెనీ విడుదల చేసిన గణాంకాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ప్రైవేట్ టెలికాం కంపెనీలు అత్యంత ఆకర్షణీయమైన ఆఫర్లను, ఉత్తమ నెట్‌వర్క్‌ను అందిస్తున్నందున మంచి ఆదరణ లభిస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి భారీ నష్టాలను చవిచూసిన బిఎస్ఎన్ఎల్‌ను మూసివేస్తారని కూడా పుకార్లు వచ్చాయి. గ్రామాల్లో తన నెట్‌వర్క్‌ను విస్తృతంగా విస్తరించిన బిఎస్ఎన్ఎల్.. ఇటీవల టవర్ కింద నిలబడినా ప్రజలు నెట్‌వర్క్ కవరేజ్ పొందలేని పరిస్థితిని ఉండేది. దీని వలన వినియోగదారులు ఇతర నెట్‌వర్క్‌లను ఉపయోగించడం ప్రారంభించారు. కానీ ఇప్పుడు తిరిగి పుంజుకున్న బిఎస్ఎన్ఎల్, కొత్త మార్గంలో కస్టమర్లను చేరుకోవడం ద్వారా, తన నెట్‌వర్క్‌ను మళ్ళీ విస్తరించడం ద్వారా ప్రజలకు మరింత దగ్గరవుతోంది. అలాగే 17 సంవత్సరాల తర్వాత ఈ త్రైమాసికంలో రూ. 262 కోట్లు లాభాలను గడించింది. నెట్‌వర్క్ విస్తరణ, ఖర్చు ఆప్టిమైజేషన్, కస్టమర్-కేంద్రీకృత సేవా మెరుగుదలలపై దృష్టి సారించిన ప్రయత్నాలే ఈ విజయానికి కారణమని బీఎస్ఎన్ఎల్ పేర్కొంది. 17 సంవత్సరాల తర్వాత బిఎస్ఎన్ఎల్ రూ.262 కోట్లు లాభాలను నమోదు చేసింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ.. ఇన్నేళ్ల తర్వాత లాభాలను ఆర్జించడం ఒక మలుపుగా అభివర్ణించారు. బిఎస్ఎన్ఎల్ సేవలు 14-18% పెరిగాయి. ఇప్పుడు దీూచీూ 4+ సేవలను కూడా ప్రారంభించింది. బీఎస్ఎన్ఎల్ సానుకూల వృద్ధిలో ఒక మైలురాయిని జరుపుకుంటుంది. మూడవ త్రైమాసికంలో తాము రూ,262 కోట్లలాభాన్ని సాధించాము. ఇది 2007 తర్వాత లాభాలను సాధించామని బీఎస్ఎన్ఎల్ తెలిపింది. ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్నప్పుడు మీ నిరంతర నమ్మకం, మద్దతుకు ధన్యవాదాలు! అంటూ వినియోగదారులనుద్దేశించి ట్వీట్ చేసింది. బిఎస్ఎన్ఎల్ కథ ముగిసిపోయిందని ఎందరో అన్నారని, ఈ కంపెనీ నిరంతరం నష్టాలను చవిచూసింది. అది కూడా, 1-2 సంవత్సరాలు కాదు, దీూచీూ 2007 నుండి నష్టాల్లో నడుస్తోంది. దీనిని




ప్రైవేటీకరిస్తారనే ఊహాగానాలు కూడా ఉన్నాయి. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికి కంపెనీ విడుదల చేసిన గణాంకాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ దాదాపు 17 సంవత్సరాల తర్వాత లాభాలను నమోదు చేసింది. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ రూ.262 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. నికర లాభం ఆర్జించింది.

## స్పోర్ట్స్

# ఛాంపియన్స్ ట్రోఫీ.. చరిత్రకు అడుగు దూరంలో విరాట్ కోహ్లి

స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌ను క్వీన్ స్వీప్ చేసిన టీమిండియా.. ఇప్పుడు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీపై కన్నేసింది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీ కోసం భారత జట్టు శనివారం దుబాయ్‌కు పయనమైంది. ఈ మెగా ఈవెంట్ పాకిస్తాన్, యూఏఈ వేదికలగా హైబ్రిడ్ మోడల్‌లో జరగనుంది. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఈ టోర్నీలో రన్నరప్‌గా బరిలోకి దిగుతున్న టీమిండియా.. ఈసారి ఎలాగైనా ఛాంపియన్స్‌గా తిరిగిరావాలని పట్టుదలతో ఉంది. ఈ మినీ వరల్డ్‌కప్‌లో భారత్ తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 19న దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

**సచిన్ రికార్డుపై విరాట్ కన్ను..**

కాగా ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లిని ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. బంగ్లాతో మ్యాచ్‌లో కోహ్లి మరో 37 పరుగులు చేస్తే.. వన్డేల్లో అత్యంతవేగంగా 14,000 పరుగుల మైలురాయిని అందుకున్న ఆటగాడిగా విరాట్ చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. సచిన్ తన 350వ వన్డే ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్‌పై ఈ




ఫీట్‌ను అందుకున్నాడు. కోహ్లి ఇప్పటివరకు 285 ఇన్నింగ్స్‌లలో 13963 పరుగులు చేశాడు. సచిన్ తర్వాతి స్థానంలో శ్రీలంక లెజెండ్ కుమార్ సంగక్కర ఉన్నాడు. సంగ్కర 378 ఇన్నింగ్స్‌లలో 14,000 పరుగుల మైలురాయిని సాధించాడు. ఈ క్రమంలో తొలి మ్యాచ్‌లో ఈ దిగ్గజాలను కోహ్లి అధిగమించే అవకాశముంది. అంతేకాకుండా ఈ టోర్నీలో విరాట్ మరో 173 పరుగులు సాధిస్తే.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా శిఖర్ ధావన్? రికార్డు కూడా బద్దలు అయ్యే ఛాన్స్ ఉంది. దావన్ ఛాంపియన్స్ ట్రోఫీలో 10 మ్యాచ్‌లు ఆడి 701 పరుగులు చేశాడు. కోహ్లి విషయానికి వస్తే.. 13 మ్యాచ్‌ల్లో 529 పరుగులు చేశాడు. అదేవిధంగా కోహ్లి మరో 263 పరుగులు చేయగలిగితే ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా వరల్డ్ రికార్డు సృష్టించే అవకాశముంటుంది. ప్రస్తుతం ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ పేరిట ఉంది. గిల్ 791 పరుగులతో ఈ టోర్నీలో టాప్ రన్‌స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. కాగా ఇంగ్లండ్‌తో జరిగిన ఆఖరి వన్డేలో కోహ్లి హాఫ్ సెంచరీ సాధించి తన ఫామ్‌ను తిరిగి అందుకున్నాడు. అదేజోరును ఈ ఐసీసీ ఈవెంట్‌లోనూ కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## రోహిత్ శర్మ ఇంకో 183 పరుగులు చేస్తే...

ఇంగ్లండ్‌తో స్వదేశంలో వన్డే సిరీస్‌ను ఘనంగా ముగించిన టీమిండియా తదుపరి చాంపియన్స్ ట్రోఫీ-2025 తో బిజీ కానుంది. బట్లర్ బృందాన్ని 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన రోహిత్ సేన.. ఆత్మవిశ్వాసంతో ఈ ఐసీసీ టోర్నమెంట్లో అడుగుపెట్టనుంది. ఇక ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా ఈ మెగా ఈవెంట్ ఆరంభం కానుండగా.. టీమిండియా మాత్రం తమ మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికైన దుబాయ్‌లో ఆడనుంది. లీగ్ దశలో భాగంగా తొలుత బంగ్లాదేశ్‌తో ఫిబ్రవరి 20న.. అనంతరం ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో.. ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత జట్టు తలపడనుంది.

**అరుదైన రికార్డు ముంగిట హిట్‌మ్యాన్**

ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓ ప్రపంచ రికార్డు ఊరిస్తోంది. దుబాయ్‌లో చరిత్ర సృష్టించేందుకు హిట్‌మ్యాన్ ఇంకా 183 పరుగుల దూరంలో ఉన్నాడు. కాగా గత కొంతకాలంగా పేలవ ఫామ్‌తో సతమతమైన రోహిత్ శర్మ ఇంగ్లండ్‌తో రెండో వన్డే సందర్భంగా వింటేజ్ హిట్‌మ్యాన్‌ను గుర్తు చేశాడు.
డెబ్బై ఆరు బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకున్న రోహిత్ శర్మ... తన వన్డే కెరీర్‌లోనే రెండో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. కటక్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో మొత్తంగా పన్నెండు ఫోర్లు, ఏడు సిక్స్‌ల సాయంతో 119 పరుగులు చేశాడు. అయితే, తదుపరి మ్యాచ్‌లో మాత్రం పేసర్ మార్క్ వుడ్ సంధించిన సూపర్ డెలివరీని ఆడలేక.. మళ్లీ విఫలమై ఒక్క పరుగుకే



పెవిలియన్ చేరాడు.

**ఇంకో 183 పరుగులు జతచేశాడంటే**

ఇక తదుపరి రోహిత్ శర్మ దుబాయ్ వేదికగా ఐసీసీ వన్డే టోర్నీ చాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనున్నాడు. కాగా దుబాయ్‌లో ఇప్పటి వరకు అతడు వన్డేల్లో 317 పరుగులు సాధించాడు. ఈ ఈవెంట్ సందర్భంగా ఇందుకు ఇంకో 183 పరుగులు జతచేశాడంటే.. దుబాయ్‌లో అత్యధిక వన్డే పరుగులు సాధించిన బ్యాటర్‌గా రోహిత్ శర్మ చరిత్రకెక్కుతాడు. ప్రస్తుతం ఈ ?ప్రపంచ రికార్డు స్కాట్లాండ్‌కు చెందిన రిచీ బెరింగ్‌టన్ పేరిట ఉంది. అతడు ఇప్పటి వరకు దుబాయ్‌లో వన్డేల్లో 424 పరుగులు సాధించాడు. టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ 342 పరుగులతో భారత బ్యాటర్లలో టాప్‌లో కొనసాగుతున్నాడు. కాగా వన్డేల్లో ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కాని రీతిలో రోహిత్ శర్మ మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతడి అత్యధిక స్కోరు 264. ఇక మొత్తంగా ఇప్పటి వరకు టీమిండియా తరఫున 260 వన్డేలు పూర్తి చేసుకుని 10988 పరుగులు సాధించాడు. అతడి ఖాతాలో 338 వన్డే సిక్సర్లు ఉన్నాయి.

## రోహిత్ శర్మకు బిగ్ షాక్.. టీమిండియా కెప్టెన్‌గా స్టార్ ప్లేయర్?



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టు భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారింది. గతేడాదిగా టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ దారుణమైన ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటింగ్ పరంగా రోహిత్ పూర్తిగా తేలిపోతున్నాడు. గతేడాది ఆఖరిలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు వైట్‌వాష్‌కు గురైంది. స్వదేశంలో ప్రత్యర్థి చేతిలో మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ వైట్‌వాష్ కావడం ఇదే మొదటి సారి. ఆ తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలోనూ రోహిత్ తీరు మారలేదు. తొలి టెస్టుకు వ్యక్తిగత కారణాలతో దూరమైన హిట్‌మ్యాన్.. ఆ తర్వాతి మ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చాడు. తొలి టెస్టులో విజయం సాధించిన భారత్.. రోహిత్ వచ్చాక వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓటమి చవిచూసింది. ఈ మూడు మ్యాచ్‌లలోనూ రోహిత్ తీవ్ర నిరాశపరిచాడు. దీంతో ఆఖరి టెస్టుకు భారత కెప్టెన్ తనంతటం తనే జట్టు నుంచి తప్పుకున్నాడు. అనంతరం స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ పర్వాలేదనిపించాడు. తొలి వన్డేలో విఫలమైన ఈ ముంబైకర్.. ఆ తర్వాతి రెండో వన్డేలో మాత్రం విధ్వంసకర శతకంతో చెలరేగాడు అయితే ఆ జోరును మూడో వన్డేలో కొనసాగించలేకపోయాడు. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు రోహిత్ సిద్ధమవుతున్నాడు. ఈ మెగా టోర్నీ తర్వాత శర్మ భవిష్యత్తుపై ఓ క్లారిటీ వచ్చే అవకాశముంది. ఏదేమైనప్పటికి టెస్టుల్లో మాత్రం రోహిత్ కెరీర్ ముగిసినట్లేనని తాజా రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి.

**కెప్టెన్‌గా బుమ్రా..?**

ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు హిట్‌మ్యాన్‌ను ఎంపిక చేసే అవకాశం లేదని పిటిఐ తమ నివేదికలో పేర్కొంది. అతడి స్థానంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు జట్టు పగ్గాలను అప్పగించాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. కాగా బుమ్రా ప్రస్తుతం గాయం కారణంగా ఆటకు దూరంగా ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి సైతం అతడు దూరమయ్యాడు. బుమ్రా తిరిగి ఐపీఎల్-2025తో తిరిగి మైదానంలో అడుగపెట్టే అవకాశముంది. కాగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో బుమ్రా రెండు పర్యాయాలు భారత జట్టుకు నాయకత్వం వహించాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బుమ్రా సారథ్యంలోని భారత జట్టు 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. బుమ్రా మరోసారి సిడ్నీలో జరిగిన ఆఖరి టెస్టులో భారత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే ఈ మ్యాచ్‌లో బుమ్రా గాయం కారణంగా మధ్యలోనే వైదొలగడంతో టీమిండియా ఓటమి చవిచూసింది.



# ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'డార్క్ నైట్'

"ప్రస్తుతం థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యువత బాగా చూస్తున్నారు. ఆ నేపథ్యంలో రూపొందిన 'డార్క్ నైట్' చిత్రం టీజర్ బాగుంది" అని డైరెక్టర్ వీవీ వినాయక్ పేర్కొన్నారు. హీరోయిన్ పూర్ణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ మూవీలో విధార్థ్, త్రిగుణ్ (అదిత్ అరుణ్), సుభాశ్రీ రాయగురు, రమా ఇతర పాత్రలు పోషించారు. పటోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ని వీవీ వినాయక్ విడుదల చేసి, మాట్లాడుతూ%-%"మా ప్రాంతం నుంచి వచ్చిన సురేష్ రెడ్డిగారు 'డార్క్ నైట్' చిత్రంతో నిర్మాతగా పరిచయమవడం సంతోషంగా ఉంది. ఈ సినిమా విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి, తెలుగు పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు. "ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య ఆద్యంతం ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేలా ఈ సినిమాని మలిచాడు. మార్చిలో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు సురేష్ రెడ్డి కొవ్వూరి. ఈ చిత్రానికి సంగీతం: మిస్కిన్, కెమేరా: కార్తీక్ ముత్తుకుమార్.



# అందం వెన్నెల ఈ కోమలి..

రుక్సార్ ధిల్లాన్ ప్రధానంగా తెలుగు, హిందీ, కన్నడ చిత్రాలలో కథానాయకిగా నటిస్తుంది. అందం, అభినయంతో ప్రేక్షకులను ఫిదా చేస్తుంది. తెలుగు ఎక్కువ సినిమాల్లో కనిపించింది. వీటిలో కొన్ని విజయాన్ని అందుకున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన ఫొటోలతో కుర్రాళ్లను ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. 12 అక్టోబర్ 1993న లండన్‌లో పంజాబీ సంతతికి చెందిన కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రుక్సార్ ధిల్లాన్. యూకేలో పుట్టినప్పటికీ గోవాలో పెరిగింది. ఈ ముద్దుగుమ్మ కుటుంబం ఇప్పుడు కర్ణాటకలోని బెంగళూరులో స్థిరపడింది.ఇండియాలోనే ఓ ప్రముఖ కళాశాల నుంచి ఫ్యాషన్ డిజైన్‌లో డిగ్రీ పట్ట పొందింది అందాల తార రుక్సార్ ధిల్లాన్. 2016లో రన్ ఆంటోనీతో సినీరంగ ప్రవేశం చేసింది. 2017లో ఆకతాయి అనే సినిమాతో తెలుగు చలనచిత్రం అరంగేట్రం చేసింది. ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని కృష్ణార్జున యుద్ధంలో హీరోయిన్?గా తన నటనతో పాటు తన అందంతోనూ ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత అల్లు శిరీష్ హీరోగా నటించిన ఏబీసీడీ అనే సినిమాలో చేసింది.

# సొంతూరినే మర్చిపోతావా..
# రష్మికపై కన్నడ ఫ్యాన్స్ ఫైర్!



నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన ఊరిని మర్చిపోయావంటూ ఆమెపై మండిపడుతున్నారు. దీనికి కారణం 'ఛావా' ప్రమోషన్స్ ఈవెంట్‌లో రష్మిక చేసేన వ్యాఖ్యలే. విక్కీ కౌశల్, రష్మిక జంటగా నటించిన హిందీ చిత్రం 'ఛావా'. ఈ మూవీ ఈ నెల 14న విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తుంది. రిలీజ్‌కి ముందు ముంబైలో జరిగిన ఓ ఈవెంట్‌లో రష్మిక పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను హైదరాబాద్ నుంచి వచ్చానని చెప్పింది. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో చర్చకు దారీ తీశాయి. పుట్టిన ప్రాంతం(కర్ణాటక) పేరు చెప్పడానికి రష్మికకు వచ్చిన సమస్య ఏంటంటూ కన్నడ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకలోని కొడగు జిలా విరాజ్ పేట రష్మిక జన్మస్థలం. కిరిక్ పార్టీ అనే కన్నడ సినిమాతో ఆమె చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. 'ఛలో'తో తెలుగులోకి అడుగుపెట్టింది. గీత గోవిందం సినిమాలో సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో వరస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్ లిస్ట్‌లోకి చేరిపోయింది. పుష్ప చిత్రంతో నేషనల్ క్రష్‌గా మారింది. అయితే ఛావా ప్రమోషనల్ ఈవెంట్‌లో తన సొంతూరు హైదరాబాద్ అన్నట్లుగా మాట్లాడడంతో కన్నడ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని తెలియజేస్తూ రష్మికను ట్రోల్ చేస్తున్నారు. వరుస హిట్లు వచ్చే సరికి సొంతూరును మర్చిపోవడం సరైన పద్ధతి కాదంటూ ట్వీట్స్ చేస్తున్నారు. కాగా, గతంలోనూ రష్మికపై ఇలాంటి ట్రోలింగే జరిగింది. పుష్ప రిలీజ్ సమయంలో తన తొలి సినిమా కిరిక్ పార్టీ నిర్మాణ సంస్థ పేరును చెప్పకుండా...'పేపర్లో వచ్చిన తన ఫొటో చూసి ఓ నిర్మాణసంస్థ తనకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చింది' అని రష్మిక చెప్పడంతో నెటిజన్స్ ఫుల్ ఫైర్ అయ్యారు. అవకాశం ఇచ్చిన నిర్మాణ సంస్థ పేరు చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్మిక నటించిన సినిమాలను బ్యాన్ చేయాలంటూ అప్పట్లో ట్వీట్స్ చేశారు. మళ్లీ చాలా రోజుల తర్వాత రష్మిక ట్రోలింగ్‌కి గురైంది. దీనికి ఈ నేషనల్ క్రష్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# కొల్లగొట్టినాదిరో..
# వచ్చేది ఎప్పుడంటే...

పవన్ కల్యాణ్ హీరోగా రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉంది. 50 శాతం చిత్రీకరణ క్రిష్ చేయగా, ప్రస్తుతం మిగతా భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేస్తున్నారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. నిధిఅగర్వాల్ కథానాయిక. బాబీ డేవోల్ విలన్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే మొదటి పాట విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో పాటను విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. "కొల్లగొట్టినాదిరో.." అంటూ సాగే లవ్ సాంగ్‌ను ఈ నెల 24న విడుదల చేయనున్నట్లు ప్రేమికుల రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్‌లో పవన్ - నిధీ రొమాంటిక్ లుక్‌లో చూడముచ్చటగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పవన్ యోధుడిగా కనిపించనున్నారు. పంచమి అనే యువరాణిగా నిధి కనువిందు చేయనుంది. ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మార్చి 28న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# పుష్ప ఓ కథ కాదు..
# విజయానికి కారణం ఇదే: నాగార్జున

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప, పుష్ప 2 చిత్రాలు సృష్టించిన రికార్డుల గురించి అందరికి తెలిసిందే. పుష్ప మూవీ రిలీజ్ అయినప్పుడు టాలీవుడ్‌లో నెగెటివ్ టాకే వినిపించింది. కానీ బాలీవుడ్‌లో మాత్రం తొలి రోజు నుంచే హిట్ టాక్‌తో దూసుకెళ్లింది. ఆ తర్వాత పుష్ప 2 కూడా మన దగ్గర కంటే బాలీవుడ్‌లోనే ఎక్కువ వసూళ్లను రాబట్టించింది. ప్రపంచ వ్యాప్తంగా పుష్ప 2 చిత్రాన్ని ఆదరించారు. విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయేలా 1800 కోట్లకు పైగా కలెక్షన్స్‌ని రాబట్టింది. పుష్ప సీక్వెల్ ఈ స్థాయిలో విజయం సాధించడం వెనక గల కారణాలను సీనియర్ హీరో నాగార్జున వెల్లడించాడు. పుష్ప చిత్రం ఇంత సూపర్ హిట్‌గా నిలవడానికి కారణం కథ కాదని.. పుష్పరాజ్ పాత్రకు దక్కిన ఆదరణనే అని ఆయన అభిప్రాయపడ్డారు. 'పుష్ప రిలీజ్ తర్వాత పుష్పరాజ్ పాత్ర ఒక సూపర్ హీరో పాత్రగా మారాడు. సోషల్ మీడియాలో ఆ పాత్రకు విపరీతమైన క్రేజీ ఏర్పడింది. మీమ్స్, స్పూఫ్‌లోనూ పుష్పరాజ్ ఒక ట్రెండ్ సెట్టర్‌గా మారాడు. అందుకే పుష్ప 2 చిత్రం భారీ విజయం సాధించింది.






Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com